

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 3 సెప్టెంబర్ 2025




## ఘనంగా ఎస్వీయూ 71వ వ్యవస్థాపక దినోత్సవం ప్రారంభం

**మహనీయుల లక్ష్యాలను నెరవేరుద్దాం : వీసీ**

**ఉన్నత విద్యావంతులను తీర్చిదిద్దడంలో ఎస్వియూ కృషి మరువలేనిది : రిజిస్ట్రార్**

**ఆకట్టుకున్న క్రీడా సాంస్కృతిక పోటీలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమకి తలమానికంగా వెలసిల్లుతున్న శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఎంతోమంది మహనీయుల కలల, లక్ష్యాలను నెరవేర్చే దిశగా సమిష్టిగా కృషి చేయాలని వైస్ చాన్సలర్ ఆచార్య అప్పారావు పిలుపునిచ్చారు. విద్యా ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎస్వియూ 71వ వ్యవస్థాపక దినోత్సవం సంబరాలు వేడుకగా నాన్ టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, విశ్వవిద్యాలయ ఉద్యోగ బృందంతో కలిసి టంగుటూరి ప్రకాశం పంతులు, నీలం సంజీవరెడ్డి, మహాత్మా గాంధీ, ఆచార్య గోవిందరాజులు, డా? బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస ఆడిటోరియంలో వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీసీ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ యస్వీయూ వరల్డ్, ఆసియా ర్యాంకింగ్స్‌లో రాష్ట్రంలో ప్రప్రథమ స్థానం నిలిచిందన్నారు. క్వాంటం టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల మంచి స్థితిలో ఉంటూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి సాయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి అని గుర్తు చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు


మిగతా 8లో









## పాడి రైతులకు విరివిగా రుణాల అందజేయాలి

**వివిధ బ్యాంక్ మేనేజర్లు రిజర్వ్ బ్యాంక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పాడి రైతులకు విరివిగా రుణాల అందజేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోనే ప్రత్యేక సమావేశం మందిరములో జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు రుణాలు అందజేయడంలో లబ్ధిదారులు ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఇన్చార్జి జెడి ఆరిఫ్, పశుసంవర్ధక శాఖ డాక్టర్లు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవనోపాధి, స్థిరమైన ఆదాయం వచ్చేలా పశుసంవర్ధక శాఖల అధికారులు పని చేయాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. తమ శాఖల ద్వారా అమలు పరిచే సంక్షేమ పథకాలపై పూర్తి


మిగతా 2లో




## అక్షరాల లక్షలు దోచేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు




**సిండికేట్‌గా మారిన డాక్యుమెంట్ రైటర్లు...**

**ఏపని కావాలన్నా వారిని కలవాల్సిందే... డాక్యుమెంట్ రైటర్లదే ఆధిపత్యం**

**అధికారులు, సిబ్బందికి వాటాలు... అటెండర్ నుంచి పైస్థాయి వరకు ఇదే తంతు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి... చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**తిరుపతి జిల్లాల్లో 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పనికో రేటు.. ఆ కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరుగదు. ఏ చిన్నపనైనా బ్రోకర్లను కలవాల్సిందే. వారు చెప్తేనే అటెండర్ నుంచి అధికారుల వరకు పనిచేస్తారు. జిల్లాలో మొత్తం 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, చిన్నగొట్టిగళ్ళు, చంద్రగిరి, పాకాల, పిచ్చాటూరు, పుత్తూరు, రేణిగుంట, సత్యవేడు,శ్రీకాళహస్తి, తొట్టంబేడు, తిరుపతి ఆర్వో, తిరుపతి రూరల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిన్న మొన్నటి వరకు ఎవరికి వారుగానే ఉన్న డాక్యుమెంట్ రైటర్లు ప్రస్తుతం సిండికేట్‌గా మారారు. పనికో రేటు ఫిక్స్ చేసి, కార్యాలయానికి వచ్చే ప్రజల నుంచి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో పనులు చేయించి వాటాలు పంచుతున్నారు. ఏ చిన్న పనైనా పెద్ద హడావుడి చేస్తూ అందినకాడికి దోచుకోడం నిత్యంజరుగుతున్నది. దందా బాగుండడంతో డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయం చుట్టూ దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. భూమి, రిజిస్ట్రేషన్ కోసం నేరుగా కార్యాలయానికి వెళ్లిన వారికి బ్రోకర్లను ఆశ్రయించాలని సిబ్బంది సూచిస్తున్నారు. పేరుకే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం. కానీ అక్కడంతా డాక్యు మెంట్ రైటర్లదే హవా. రిజిస్ట్రేషన్ కార్యాలయాల సమీపంలో అనధికారికంగా ఆఫీసులను ఏర్పాటు


మిగతా 4లో


### అమ్మవారి ఆలయంలో

## ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుండి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. పవిత్రోత్సవాల ముందు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పద్మావతి అమ్మవారిని ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 6 నుండి 8.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర


మిగతా 8లో




సూర్య
www.suryaa.com
బుధవారం
॥ 3 సెప్టెంబర్ 2025 ॥


## నిత్యాన్నదానానికి రూ.50వేలు విరాళం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి దాతలు మంగళవారం విరాళం అందజేశారు. హైదరాబాదుకు చెందిన ఇందిర నిత్యాన్నదాన పథకానికి రూ.50 వేలను ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు. వారికి ఆలయఅధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు అనంతరం మృత్యుంజయ మండపంలో వేదపండితుల ఆశీర్వచనం, స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.



## ముఖ్యమంత్రి సహాయానికి లబ్దిదారుల ధన్యవాదాలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న తమకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించిన ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌కి లబ్దిదారుల ధన్యవాదాలు తెలిపారు. మంగళ వారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. చిల్లకూరు మండలంలో ఏడు మంది లబ్దిదారులకు 4లక్షల రూపాయలు చెక్కులను అందించారు. లబ్దిదారులు ఎంఎల్ఏని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ తోపాటు మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, తెలుగుదేశం నాయకులు ముచ్చకాల నందకుమార్, నాగరాజు, శైలజ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, పసల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొని వైయస్సార్ విగ్రహానికి, పూజలు నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, మస్తాన్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏ రాశి చంద్రశేఖర్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, మాధవరెడ్డి,అగరాల దేవా రెడ్డి,అగరాల భాస్కర్ రెడ్డి, మల్లం చంద్రమౌళి రెడ్డి,సూరి, సిద్దిక్ భాష, కోలా అనిల్, మురగయ్య, వేణుగోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ జన్మదినంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌లో జనసేన కొట్టె సాయి తరఫున ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరయ్యారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మహానేత మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి భౌతికంగా దూరమైనా ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎంసీ విజయనంద రెడ్డి అన్నారు మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంతపేట కూడలిలో రాష్ట్ర మొదలియార్ సంఘం అధ్యక్షులు జ్ఞాన జగదీష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీ విజయనంద్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తపోవనం తదితర ప్రాంతాల్లో పేదలకు అన్నదానం చేశారు. చిత్తూరు నగరకపాలక సంస్థ డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ మాజీ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ కృష్ణారెడ్డి పార్టీ నాయకులు,కేపీ శ్రీధర్ పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఐ గోపికి ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంఎం వాడ గ్రామంలో వరసిద్ధి వినాయక స్వామి ఆలయంనకు శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ డి.గోపీనాథ్ వచ్చేశారు. వారికి స్వాగతం పలికి స్వామి శేష వస్త్రంతో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ శ్రీకాళహస్తి నియోజవర్గం ఇన్చార్జ్ ఇర్ల.రాజా మాదిగ, శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్. అనంతరం వినాయక స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. నిమజ్జనంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వినాయక కమిటీ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహకమిటీ సభ్యులు, ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలోని పాడి రైతులకు విరివిగా రుణాల అందజేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అవగాహన కలిగి ఉండి, పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా మారు మూల గ్రామాలకు వెళ్లి ప్రభుత్వము అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహనకలిగించినపుడే జిల్లా యంత్రాగంపై ప్రజలలో నమ్మకం కలుగుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ ఏడిల ద్వారా వారి పరిధిలో ఉన్న రైతుల్లో పాడి పరిశ్రమ మరియు పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని అందుకు అనుగుణంగా అవసరమైన ఆర్థిక సాయం అందించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు రైతులతో ప్రత్యక్షంగాను, సంబంధం కలిగి ఉండాలని పశుసంవర్ధక అధికారులను ఆదేశించారు. పాడిపైన ఆసక్తి కలిగి ఉన్న రైతులు జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఒక్క పాడి ఆవు ఉన్న రైతులను గుర్తించాలి, అలాగే రెండు పాడి ఆవులు రైతులను గుర్తించాలి సమగ్ర నివేదికను తయారుచేసి సంబంధిత ఆయా మండలాల ప్రధాన కేంద్రాలలో ఉన్న బ్యాంక్ మేనేజర్లతో పాడి రైతుల రుణ సౌకర్యంపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు జాబితాలో ఉన్న రైతులు అర్హత పొందిన రైతులను జాబితా సిద్ధం చేయాలని, వివిధ కారణాల వలన పాడి రైతులు తిరస్కరణకు గురైన వివరాలతో కూడిన జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకొని రావాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే ఏడు కోట్ల రూపాయలు పాడి రైతులకు అందజేయడం జరిగిందని తెలిపారు ఇంకను పాడు రైతుల ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉందని తెలిపారు, బ్యాంక్ అధికారులు పాడి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలిపారు.జిల్లా స్థాయిలో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కమిటీకి సంబంధించిన ఇది రెండవ సమావేశం అని ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎల్‌డిఎం మీతరుణ్ కుమార్, 32 మండలాల పశుసంవర్ధక శాఖ సిబ్బంది, డాక్టర్లు, వివిధ బ్యాంకుల పాల్గొన్నారు.

# మనిషిగా పుట్టి కోట్ల గుండెల్లో దేవుడైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### మహిళా విభాగ నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మనిషిగా పుట్టి కోట్లమంది ప్రజల హృదయాల్లో దేవుడైన ఏకైక వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మహిళ విభాగ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి కొనియాడారు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించి నేటికీ 16 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయన వర్ధంతిని మంగళవారం సుబ్బారెడ్డి నిలయము నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బండపల్లి నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు సునీల్ కుమార్ మండల వైసిపి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి వైయస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించినారు కొత్తకోటలో వైయస్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి దేవుడు లాంటి వ్యక్తిని కొనియాడారు. అలాంటి వ్యక్తి మన రాష్ట్రంలో పుట్టడం మన చేసుకున్న అదృష్టమని వాళ్లు కొనియాడారు మన రాయలసీమ జిల్లాలో పుట్టడం మహాపుణ్యమన్నారు. బండపల్లి పూతలపట్టు గౌతి సుబ్బారెడ్డి స్వగృహమునందు కొత్తకోట అన్నదాన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకుడు తలపల్లి బాబు రెడ్డి జడ్పిటిసి సభ్యురాలు దేవకి బండపల్లి ఎంపీటీసీ యతీష్ సర్పంచి ఎంఎస్ మనీ మండల వైస్ ఎంపీపీ ద్వారకనాథ్ రెడ్డి రాజా రత్నారెడ్డి ప్రభాకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి జయచంద్రారెడ్డి గోవిందరాజులు రామ్మూర్తి బాలాజీ షణ్ముగంజైపాల్ వైసిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# రియల్ హీరో పవన్ కళ్యాణ్ : ఎమ్మెల్యే ఆరణి

### తిరుపతిలో పలుచోట్ల ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్



కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో జరిగాయి. ఉదయం చెన్నారెడ్డి కాలనీలోని బిసి గర్ల్స్ హాస్టల్‌లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకేక్ కట్ చేసి పవన్ కళ్యాన్ పుట్టిన రోజు వేడుకలను చిన్నపిల్లలు, జనశ్రేణుల మధ్య జరిపారు. అనంతరం విద్యార్థినీలకు బుక్స్, పెన్స్, దుప్పట్లు పంచిపెట్టారు. అనంతరం అలిపిరి శ్రీవారి పాదాల వద్ద కొబ్బరి కాయలు కొట్టి పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆకాంక్షించారు. అలాగే మెటర్నటీ హాస్పిటల్‌లో బాలింతలకు పండ్లు, బ్రెడ్, దుప్పట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. అనంతరం రుయా ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందచేశారు. పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసిన ట్లు క్యూలైన్లో నిలుచున్నవారికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వివరించారు. పేద నాయి బ్రాహ్మణలకు సెలూన్ కిట్స్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు. మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వ స్కూల్‌లో చదువుతూ పదోతరగతిలో మంచి మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థినీలకు రెండు సైకిళ్ళను ఎమ్మెల్యే తన కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. రీల్ హీరోగానే కాకుండా రియల్ హీరోగా పవన్ కళ్యాణ్ మారి గత ఎన్నికల్లో వందశాతం స్ట్రయిక్ రేట్ సాధించారని ఆయన కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆశిశ్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్‌కు, మెగా కుటుంబానికి కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశ్శిలు మెండుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ హరి ప్రసాద్, రాజా రెడ్డి, వెంకటేశ్వర రావు, హరిశంకర్, అనీల్ రాయల్, ఆముదాల వెంకటేష్, అన్నారెడ్డి యువరాజ్, కెఎంకే లోకేష్, దినేష్ జైన్, సానె శ్రీనివాస్, నీలాద్రీ, కీర్తన, ఆకేపాటి సుభాషిణి, డాక్టర్ వనజ, కార్పోరేటర్లు పొన్నాల చంద్ర, నరసింహాచ్చారి, వరికుంట్ల నారాయణ, సికే రేవతి, కల్పనా యాదవ్, శైలజ, దూది కుమారి, దూది శివ, తిరుత్తుణి వేణుగోపాల్, దూది రమేష్, మునస్వామి, జానకిరామ్ రెడ్డి, ఆర్కాట్ క్రిష్ణప్రసాద్, వినోద్ రాయల్, బాలిశెట్టి కిషోర్, వెంకటేష్, ఆళ్వార్ మురళీ, పగడాల మురళీ, శిరీషా, కొండా రాజ్ మోహన్, రమేష్ నాయుడు, చందు, దిలీప్ పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కల నాటారు. యూనియన్ అధ్యక్షుడు తోకల అశోక్ కుమార్ మాట్లాడుతూ యూనియన్ అనేది కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందంజలో ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయుడు హరినాథ్ రెడ్డి, ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పూలసురేష్, రాష్ట్ర కోశాధికారి ఎస్.పవన్‌కుమార్, డిస్కం ఉపాధ్యక్షులు వెంకటాద్రి, బంగారు వెంకటేష్, ఆర్.రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఎస్.కిరణ్, పి.జి.రాజు (టెన్నిస్‌కోచ్), రామానాయుడు ధర్మేంద్ర, లోకనాథం, పవన్, వరలక్ష్మి, సౌజన్య, పాలకూరు అశోక్‌లు పాల్గొన్నారు.



## టిసిఎల్‌లో ఉత్సాహంగా ఉపాధ్యాయులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. మూడవరోజు మంగళవారం ముఖ్య అతిధులుగా రొటేరియన్ దశరథ రామిరెడ్డి, నందిమండలం బాలకృష్ణం రాజు మూడవరోజు మొదటి మ్యాచ్ తడ-ముత్తుకూరులను ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. మాట్లాడుతూ ప్రగతి సేవాసంస్థ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులను గుర్తించి వారికి క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖర్, పిడి కరిముల్లా, ఉపాధ్యాయులు, ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రావ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పవనకళ్యాణ్ సేవలను కొనియాడారు. జనసేన కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓసి మోహన్, నాగార్జున, నవీన్, అనిల్, వంశీ, కుమార్, లతీఫ్, వసంత్ పెంచలయ్య, మురళి పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**చౌడపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే ఆరోగ్యం కేంద్రంలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండులో కేక్‌ను కట్ చేసి పేదలకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పుంగనూరు సింగిల్ విండో అధ్యక్షుడు పగడాల రమణ, నియోజకవర్గ నాయకుడు కోలా సోమశేఖర్‌లు ప్రసంగి ంచారు. ఈ కార్యక్రమం లో జనసేనపార్టీ, కూటమి నాయకులు పురుషోత్తం, సింగిల్ విండో అధ్యక్షుడు హరి రాయల్, లీలా కుమార్, నాయక్, గణశ్యామ్, భూదేవి హోటల్ యజమాని మురళి, సాయికిరణ్, రాఖీ, నగేష్, హేమంత్ పాల్గొన్నారు.



## స్త్రీశక్తి విజయోత్సవ సభకు స్థల పరిశీలన

**చౌటపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ వద్ద ఈనెల మూడున తలపెట్టిన స్త్రీశక్తి విజయోత్సవ సభకు స్థలాన్ని పరిశీలించారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, నాయకులు శ్రీధర్ రాజు, బోయకొండ సుబ్బు రెడ్డి, సోములు స్థలాన్ని పరిశీలించారు. పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్, ఎస్సై నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## పేదల గుండెల్లో చిరస్థాయి ముద్ర వేసుకున్న వైయస్‌ఆర్

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని పలువురు వైకాపా నాయకులు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైకాపా ఆధ్వర్యంలో ఘననివాళి జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రవైకాపా ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు, మండలపార్టీ అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి, రాష్ట్ర దృశ్యకళల అకాడమీ మాజీసభ్యుడు అంజిబాబు, రాష్ట్రవైకాపా విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, సుధాకర్ రెడ్డి, నాయకులు రవిచంద్ర రెడ్డి, షంషీర్ నున్న భాస్కర అనుప్రియ హరీప్రాయల్, పవన్ రాయల్, ఓబుల్ రెడ్డి, కృష్ణప్ప, అల్తాఫ్‌భాషా, సుబ్రహ్మణ్యం రాజు, హరినాథ్, భాగ్యలత, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్: ఎమ్మెల్యే సునీల్ కుమార్

**ఘనంగా డిప్యూటి సీఎం జన్మదిన వేడుకలు**

**టవర్ క్లాక్ సెంటర్‌లో డొక్కా సీతమ్మ అన్నదాన శిబిరం**




**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిస్వార్ధంగా పనిచేసే ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ అని గూడూరు శాసనసభ్యులు పాసీం సునీల్‌కుమార్ అన్నారు. జనసేనపార్టీ నాయకులు తీగల చంద్రశేఖర్‌రావ్ ఆధ్వర్యంలో మంగళవారం జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో భారీ అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కోసం నిస్వార్ధంగా పవన్ కళ్యాణ్ పని చేశారనీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గూడూరు నియోజకవర్గంలో పల్లెపండుగ కార్యక్రమంకు సుమారు రూ.15కోట్లు విడుదల చేశారన్నారు. నిధులతో ప్రతి పంచాయతీలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మిస్తున్నామన్నారు. రానున్న 15 ఏళ్లు పాటు కూటమి ప్రభుత్వం కలిసి ఉండాలని, పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు పూర్తిగా అభివృద్ధిలో వెనుక పడి ప్రజలు అష్టకష్టాలు పడ్డారనీ, ప్రస్తుతం పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పవన్‌కళ్యాణ్ బాధ్యతలు తీసుకున్న అనంతరం గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృధి బాటలో పయనిస్తున్నాయన్నారు. జనసేన నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవలోనూ ముందుంటారనని అందులో భాగంగానే డొక్కా సీతమ్మ పేరిట 500 మందికి అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాయికిరణ్, నాగార్జున, మనోజ్, విజయ్, మధు,వంశీ, నవీన్, కుమార్, అనిల్,వసంత్, సాయి, లతీఫ్, గురుబాబు, వేణు, సుభాన్, మురళీ, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## మహానేత వైయస్‌ఆర్‌కు నివాళులు

**కేవీబిపురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కేవీబిపురంలో భారత్‌గ్యాస్ పెట్రోలియం కంపెనీలో తెరని ధనుంజయుల రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతిని నిర్వహించారు. అనంతరం కార్యక్ర మం పురస్కరించుకుని మండల మాజీ ఎంపీపీ రాష్ట్ర ముదిరాజ్ సంఘం మాజీ డైరెక్టర్ ధనుంజయ రెడ్డి కోనేరు మోహన్‌నాయుడు సెంచరీ శెట్టి కిష్టయ్య ఆనంద్ రెడ్డి అశోకు ఓల్లూరుపాలెం ఖాదర్ భాష, వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్తలు భారీ సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘటించారు.



## ముక్కంటి సేవలో జాయింట్ కలెక్టర్లు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తికేయ ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేక పనులు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటం వేద పండితుల ఆశీర్వచనం ఇప్పించారు.



## నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యతనివ్వడం

**ఎంపీడీఓ ఏపీఆర్ కుమార్**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కొలమడుగు గ్రామ పంచాయతీ, చిలమ నుపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ ఏపీఆర్.కుమార్ తనిఖీ చేసి మస్టర్ ప్రకారం కూలీల హాజ రును పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ నీటి సంరక్షణ పనుల కు ప్రాధాన్యతనించి ఎక్కువ సంఖ్యలో పనులు చేపట్టినట్టు తెలిపారు. తద్వారా ఈ వర్షాకాలంలో నీరు వృథా కాకుండా నీటి కుంటల ద్వారా, పశువుల కుంటల ద్వారా, పూడికతీయుట పనుల ద్వారా నీటిని సంరక్షించి భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి ఉపాధి



హామీ పథకం ద్వారా చేపట్టిన పూల తోటలో పనులను పరిశీలించారు. సంబంధిత రైతులు ప్రస్తుతం గులాబీ పూలకు దర తక్కువగా ఉన్నదని తెలిపారు, దీనికి స్పందించిన ఎంపీడీఓ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహణ ఖర్చులకు గాను రెండు లక్షలు చెల్లిస్తున్నట్టు తెలిపారు. దీనిని సక్రమంగా వినియోగించి ఎక్కువ ఉత్పత్తిని దీర్ఘకాలిక లబ్దిని పొందా లని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సహాయకులు వెంకటపతి, రైతులు, ఉపాది కూలీలు, పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13 లక్షల 37వేల 431 రూపాయుల చెక్కులను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పంపిణీ చేశారు. గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకున్న బాధితులకు అందచేశారు. సాజిదా రూ.180618, జమల్ల నందీష్, రూ.261087, గజ్జల భాగ్యమ్మ రూ.101274, రూ.200506, చిట్టమూరు మండలం చెంబేటి సుబ్బయ్య రూ.118400లతో పలువురికి చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులిమి శ్రీనివాసులు వెంకటేశ్వరాజు, పలగటి భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, జలీల్ బాష అబ్దుల్ రహీమ్, చిరంజీవి, అమరేంధ్ర, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గుండమ్మ కాలనీలో రూ.16 లక్షలు, ప్రాజెక్టు వీధిలో రూ.46 లక్షలతో నిర్మించిన డ్రైన్‌లకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం భూమి పూజ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## చిత్తూరులో ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** పేద ప్రజల ఆశాజ్యోతి, ప్రజా హృదయాలను గెలుచుకున్న జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ చిత్తూరు జనసేన పార్టీ నాయకులు, అభిమానులు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన సీనియర్ నేత ఆరణి శివకుమార్ ఆదేశాల మేరకు నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..., పేద ప్రజల సమస్యల పరిష్కారమే పవన్ కళ్యాణ్ రాజకీయ యాత్ర ధ్యేయమని, ఆయన సాధారణ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలనకు, యువతకు ఉపాధి అవకాశాల సృష్టికి, మహిళా శక్తీకరణకు ఆయన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్లు పూర్ణచంద్ర, ఏకే రవి,అడ్వకేట్ చంద్రమౌళి ,శ్రీకాంత్, రఘు, వీర మహిళలు, జనసేన వార్డు ఇన్చార్జులు పాల్గొని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. అభిమానులు పెద్ద ఎత్తున హాజరై "జై జనసేన" నినాదాలతో కార్యాలయం మారుమోగించారు. ఈ వేడుకలతో చిత్తూరు జనసేన శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏపీఎస్ ఆర్టీసీ, తమిళనాడు ఆర్టీసీల ఒప్పందం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాల కట్ల బ్రహ్మోత్సవాలు 24.09.2025 నుండి 02.10.2025 వరకు తిరుమల నందు ఘనంగా నిర్వహించబడుతున్నాయి ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా అంతర్రాష్ట్ర మార్గాలలో ఆదరపు సర్వీసులను నడిపేందుకు మంగళవారం తమిళనాడుకు చెందిన ఆర్టీసీ, ఏపీఎస్ఆర్టీసీ మధ్య తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో మంగళవారం ఒప్పంద సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తమిళనాడు రాష్ట్రంలోని ఐదు ఆర్టీసీల అధికారులు ,తిరుపతి జిల్లా ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. రెండు ఆర్టీసీల ఒప్పందం ప్రకారం తమిళనాడులోని వివిధ ప్రాంతాలకు సంబంధించి సుమారు 150 బస్సులు ఏపీఎస్ఆర్టీసీ కి సంబంధించి 150 బస్సులు తమిళనాడు కు నడిపేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ స్పెషల్ సర్వీసులు 23.09.2025 నుండి 06.10.2025 వరకు తిప్పడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ ఆర్టీసీ తరపున జిల్లా ప్రజా రవాణా అధికారి M. జగదీష్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ విశ్వనాథ్ డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, బాలాజీ ఇతర డిపో మేనేజర్లు అలాగే తమిళనాడు రాష్ట్రంలోని ఆర్టీసీల నుండి R. మోహన్ , మేనేజింగ్ డైరెక్టర్ SETC, చెన్నై గుణశేఖరన్ మేనేజింగ్ డైరెక్టర్ TNSTC, సేలం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**- కొత్త ఆంబ్యులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అత్యవసర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో పాత ఆంబ్యులెన్స్ ల స్థానం లో కొత్త ఆంబ్యులెన్స్‌లు తీసుకువచ్చి ప్రజలకు అత్యవసర సేవలు అందించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం ప్రాంగణం లో కొత్త ఆంబ్యులెన్స్ ను జిల్లా కలెక్టర్ మరియు చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆసుపత్రి కి సంబంధించి పాత బడిన ఆంబ్యులెన్స్‌ల స్థానంలో కొత్త ఆంబ్యులెన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఐటిసిఎల్ ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాంసబిలిటీ కింద త్వరలో మరొక ఆంబ్యులెన్స్ రానున్నదని, దీనితో ఆంబ్యులెన్స్ ల సంఖ్య 3కు పెరుగుతుందన్నారు. అత్యవసర వైద్య చికిత్స, రెఫరల్‌లకు వేలూర్, తిరుపతి లోని ఆసుపత్రులకు రోగులను సరియైన సమయంలో తీసుకువెళ్లడానికి ఆంబ్యులెన్స్‌లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్ డా. సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి సమయంలో ఇళ్లలో దొంగతనములు చేయు దొంగలు అరెస్ట్

**- సుమారు రూ.13,50,000 లక్షల విలువ గల 151 గ్రాముల బంగారు నగలు నేరమునకు ఉపయోగించిన రూ.3 లక్షల విలువైన ఆటో స్వాధీనం**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** గత కొద్దిరోజులుగా తిరుపతి మున్సిపాలిటీ పరిధిలో, చుట్టు ప్రక్కల ప్రాంతాలలో వరుస దొంగతానాలు జరుగుతున్న నేపథ్యంలో 2025 వ సంవత్సరం జనవరి నుండి జరుగుతున్న నేరాల ను ఛేదించాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ఆదేశాల మేరకు, తిరుపతి సి.సి.ఎస్ అడిషనల్ ఎస్పీ .నాగభూషణరావు పర్యవేక్షణలో, తిరుపతి సి.సి.ఎస్ డిఎస్పి .శ్యామ్ సుందరం ఇన్స్పెక్టర్లు:- వి.చిన్న పెద్దయ్య, యన్. శివ కుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, ఎస్.ఐ ప్రదీప్ కుమార్ రెడ్డి, సి.సి.ఎస్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి, అనుమానితుల గురించి విచారించి, వారి యొక్క కదలికలపై పైన నిఘా పెట్టి,A-1.అక్కుర్తి నవీన్, ఏ లల్లీ, (25) తిరుపతి. A-2.దేరంగుల జగదీశ్, ( 25), తిరుపతి. ను మంగళవారం 9-00 గంటలకు మంగళం రోడ్, బొంతాలమ్మ గుడి సమీపము వద్ద ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి మొత్తం 151 గ్రాముల బంగారు నగలు నేరాలకు ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈకేసుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి 14-08-2025 వ తేదీ %ుణ%, సూపరింటెండెంట్ గా పని చేస్తున్న శ్రీనివాసు లు తన కుటుంబ సభ్యులతో కలసి హైదరాబాద్ కు వెళుతూ ఇంటి కి తాళం వేసి వెళ్ళినారు, మరలా 18-08-2025 వ తేదీ ఉదయం ఇంటికి రాగా ఇంటి తాళం పగులకొట్టి దొంగలు ఇంటి లోని బంగారు నగలు, వెండిని దొంగిలించుకుని వెళ్ళినట్లు గమనించి 18-8-2025 వ తేదీ సాయంత్రము 4 గంటలకు క్రైమ్ పోలీసు వారికి ఫిర్యాదు చేసినారు. ఆ పిర్యాదు మేరకు తిరుపతి %జజూ% పోలీస్ స్టేషన్ నందు %జతీ.చీశీ. 40/2025 ఖ/o 331 (4), 305 (ఛ) దీచీూ% క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది ,మొదటి నేరస్థుడు అయిన ఆకృతి నవీన్ తన సహచరుల తో కలసి 2019 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు సుమారు 21 ఇంటి దొంగతనములు తిరుపతి, పరిసరప్రాంతాలలో ముత్యాలరెడ్డి పల్లి, అలిపిరి, బైరగిపట్టడా, వంటి టౌన్ ఏరియాలలో శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూర్ ప్రాంతాలలో రాత్రివేల ఇంటి దొంగతనములు, అలాగే ఒంటరిగా వెళుతున్న మహిళా మెడలోని బంగారు నగలు, చైన్లు లాగుకొని వారిని బెదిరించి దొంగతనములు చేయు పాత నేరస్తుడు ఆ క్రమంలో ఆటో నడుపుకుని జీవిస్తూ, చెడు అలవాట్లకు గంజాయి కి బానిస అయిన దేరంగుల జగదీష్ కు అకుర్తి. నవీన్ పరిచయము కాగా ఇద్దరు కలసి వారి విలాసాలకు దొంగతనములు చేస్తూన్నారు. ఈ కేసులో విశేష ప్రతిభ కనబరిచిన తిరుపతి సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు వి. చిన్న పెద్దయ్య, యన్.శివ కుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ లు ప్రదీప్ కుమార్ రెడ్డి , రామ్మోహన్, క్రైమ్ పార్టీ సిబ్బంది ASI, మురళి, వేంకటేశ్వర రావు, హెడ్ కానిస్టేబుల్లు విశ్వనాథ్, మునిరాజులు, రవిప్రకాశ్, కానిస్టేబుల్ అయిన మోహన్ నాగరాజా, దాము, రమేశ్ లను తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.,అభినందించి వారికి నగదు రివార్డ్ లు ఇవ్వడము జరిగిందని DSP క్రైమ్, తెలియచేసినారు.

## అక్షరాల లక్షలు దోచేస్తున్న... డాక్యుమెంట్ రైటర్లు

మొదటి పేజీతరువాయి....

చేసుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. కొనుగోలు, అమ్మ కందారుల డాక్యుమెంట్లను రెడీ చేయాల్సిన రైటర్లు సబ్ రిజిస్ట్రార్ సిబ్బందికి అదనపు ఆదాయ వనరుగా మారారు. అక్రమాలు బయట పడకుండా, సిబ్బంది తప్పులు ఎవరికీ కనపడకుండా చూడడంలో వారిదే ప్రధాన పాత్ర. వారిని కాదంటే రిజిస్ట్రేషన్ ఆఫీస్లో ఫైళ్లు ముందుకు కదలవు కొందరు రిజిస్ట్రార్లే ప్రైవేటు వ్యక్తులకు నెలనెలా కొంత మొత్తం చెల్లించి. ఏజెంట్లుగా నియమించుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లు లేనిదే పని కావడం లేదు. వారి అధ్వర్యంలో మామూళ్ల పర్వం యదేచ్ఛగా సాగుతోంది. రిజిస్ట్రార్ కార్యాల యాల్లో పని చేస్తున్న సిబ్బందికి అవినీతి మరక అంటకుండా వారి జేబుల్లోకి డబ్బులు దర్జాగా చేరుతున్నాయి. వారధులుగా డాక్యుమెంట్ రైటర్లు అనధికార విధులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోకి డాక్యుమెంట్ రైటర్లను అనుమతించకూడదు. కానీ, ప్రతి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనీ వారి ద్వారానే జరుగుతోంది.వారు చెబితేనే ఫైళ్ళు ముందుకు కదులుతాయి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకునే పార్టీలు (అమ్మకం, కొనుగోలుదారులు) ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలి, చలానా రూపంలో నిర్ణీత మొత్తం చెల్లించాలి. రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక సంబంధిత డాక్యుమెంట్లు కొను గోలు దారుల చేతికి రావాలి.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పేరుతో స్టాంప్ డ్యూటీ చెల్లించే మొత్తంలో ఒక శాతం మాముళ్ల రూపం లో వసూలు చేస్తున్నారు. డాక్ మెంట్ రైటర్ చెప్పినట్లు చేస్తే పని సాఫీగా సాగిపోతుంది లేదనుకో కార్యాలయ సిబ్బంది సవాలక్ష కొర్రీలు పెడతారు. అది దృష్టిలో పెట్టుకొని అడిగినంత ఇచ్చుకొని పని పూర్తి చేయించుకుంటున్నారు. రైటర్లు రోజులో వసూలైన మొత్తం ను తన దగ్గరే ఉంచుకుని సాయంత్రానికి సిబ్బందికి అందజేస్తున్న విషయం బహిరంగ రహస్యమనే చెప్పాలి కార్యాలయాల కు రైటర్లు బంగారు బాతుగుడ్లుగా సిబ్బంది భావిస్తుంటారు. ప్రతి నెలా వారు ప్రభుత్వం ద్వారా పొందే జీతానికి రెట్టింపు ఆదాయం అదనంగా వస్తుంది . మున్సిపాలిటీలకు దగ్గరగా ఉన్న మండలాల్లో సైతం భారీగా భూముల వ్యాపారాలు జరగడం విశేషం, జాతీయ రహదారులను అనుకుని పెద్ద ఎత్తున వ్యాపార కేంద్రాలు వెలుస్తున్న కారణంగా భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కొన్నిచోట్ల చెరువు ఎఫ్‌టీఎల్, డీపట్టా భూములు సైతం రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లోని డాక్యుమెంట్ రైటర్లకు ఆదాయం 'మూడు పూలు.. ఆరు కాయలు'గా లభిస్తోంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఎన్నో ఏళ్లుగా తిష్టవేసిన డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్లలో చక్రం తిప్పుతున్నారు. ఎలాంటి నియంత్రణ లేదు. డాక్యుమెంట్ రైటర్లు అంగీకరిస్తున్నారు. రైటర్లు తయారు చేసే ఒక్కో డాక్యుమెంట్ కు రూ. 10వేల నుంచి రూ. 20వేల వరకు వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లందరూ సిండికేట్‌గా ఒకటే రేటును నిర్ణయించుకుని వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్ తయారీకి ఎంత తీసుకోవాలనే విషయమై ప్రభుత్వ నిర్ణయమేది లేదని రిజిస్ట్రార్ కార్యాలయ వర్గాలు తెలియజేస్తున్నాయి. పైగా రైటర్ల వ్యవస్థ అనధికారం కావడంతో వసూలు చేసే ఛార్జీలపై నియంత్రణ లేదు. రైటర్లు కొత్తగా డా క్యుమెంట్ తయారు చేసేదేమీ లేదు. కంప్యూటర్లలో పొందుపరిచి ఉన్న దానినే మార్చి పావుగంటలో డాక్యు మెంట్ రేడీ చేసి చార్జీలు వసూలు చేస్తున్నారు. ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఎవైనా సమస్యలుంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బందికి కాసుల పండుగే. ఇలాంటి వాటికి రూ.50 వేల నుంచి రూ.లక్షల వరకూ వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. పలు సందర్భాలలో డాక్యుమెంట్లు సరిగా ఉన్నా ఏదో సమస్య సృష్టించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పెండింగ్ లో పెడుతున్నారు. డబ్బు ముడితే కానీ అవి కదలవు. ఈ డబ్బును కూడా డాక్యుమెంట్ రైటరే వసూలు చేసి కార్యాలయ సిబ్బందికి అందజేస్తున్నట్లు సమాచారం. బహిరంగంగా ఈ కాసుల దందా సాగుతున్న ఏసీబీ అధికారులు మాత్రం ఇటువైపు తొంగి చూడడంలేదు.

**కార్యాలయాల మాటునే డాక్యుమెంట్ రైటర్లు...**

జిల్లా లో సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద బాక్యుమెంట్ రైటర్స్ పెద్దఎత్తున దుకాణాలు తెరిచారు. వీరిలో చాలా మంది అధికారులు, క్రయవిక్రయదారులకు దళారులుగా మారి, అక్రమ వసూళ్లకు తెరలేపారు. అనధికారికంగా సబ్ జిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి ఇవ్వా లంటూ సెంటు, ఎకరాలు, ప్లాట, ప్రకారం లెక్కగట్టి మరీ వలలో వాటిని సైతం అక్రమ రిజిస్ట్రేషన్ చేసి, రూ. లక్షలు గడించారనే ఆరోపణ వస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు ఏకంగా అసైన్డ్ భూములు డబ్బులకు లోనై రిజిస్టర్ చేస్తున్నారానేది బయట పొక్కుతోంది ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చిత్తూరుకు మరిన్ని కంపెనీలు రానున్నాయి .. ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి

**– జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి**
**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గానికి పేరున్న కంపెనీలు వస్తాయని యువతకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం పీవీకేఎన్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడిచిన ఏడాది కాలంలో ఇది మూడో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత జాబ్ మేళాలో టాప్ టెన్ కంపెనీస్ పాల్గొంటువున్నందున యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంపెనీలు స్థాపనకు సంబంధించి భూ కేటాయింపుల్లో సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకెళ్లి పరిష్కరించామని.. త్వరలోనే పలు కంపెనీలకు భూమి కేటాయింపులు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రముఖ అరవింద్ మిల్స్ త్వరలో ఏర్పాటు కానుందని సుమారు నలభై వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. చిత్తూరు మీదుగా రెండు ఎక్స్ ప్రెస్ హైవేలు త్వరలోనే పూర్తికానున్నాయని వీటిని అనుసంధానుస్తూ దుబాయ్ కి చెందిన లాజిస్టిక్స్ కంపెనీలు రానున్నట్లు వివరించారు. పాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ స్థలంలోనూ మాల్స్, హెూటల్స్ నిర్మాణం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిస్తామన్నారు. చిత్తూరు యువతకు చిత్తూరు లోనే ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీలు, ఉద్యోగ అవకాశా లు తదితర అంశాలపై స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవన జ్యోతి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





## ప్రతిపక్ష హెూదా ఇవ్వడానికి దమ్ము ధైర్యం పని లేదు...మెజారిటీ ఉంటే చాలు

**– సజ్జలకి వార్నింగ్ ఇచ్చిన చిత్తూరు టిడిపి నాయకులు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్:** ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్ పెడుతూ చంద్రబాబునాయుడుకు దమ్ము ధైర్యం ఉంటే జగన్ ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని మాట్లాడటం చూస్తుంటే అతని యొక్క అమాయకత్వంమా, అహంకారంమా లేకుంటే పిచ్చి ముదిరి మాట్లాడుతున్నాడా అని అర్థం కాకున్నా ఉంది. ప్రతిపక్ష హెూదా ఏమి ఫ్రిడ్జ్ లోను, బీరువాలను లేదు తీసి ఇవ్వడానికి. మెజారిటీ ఉంటే, 17 సీట్లు గనక వస్తే సహజంగానే ప్రతిపక్ష హెూదా ఇస్తారన్న విషయాన్ని తెలుసుకోకుండా మాట్లాడుతున్నాడు. గతంలో ప్రతిపక్ష హెూదా కోసం స్పీకర్ కి లేఖలు రాసినప్పటికీ కూడా ప్రతిపక్ష హెూదా ఇవ్వలేమని స్పీకర్ గారు రాతపూర్వకంగా సమాధానం చిన్నప్పటికి కూడా, మళ్లీమళ్లీ ప్రతిపక్ష హెూదా గురించి మాట్లాడటం సజ్జల రామకృష్ణారెడ్డి మూర్ఖత్వానికి నిదర్శనం. దమ్ము ధైర్యం గురించి సజ్జల మాట్లాడటం విడ్డూరంగా ఉంది. పైగా సూపర్ 6 పథకం పైన ప్రశ్నిస్తామని వాగుతున్నాడు... అంత ధైర్యమే ఉంటే శాసనసభకు వచ్చి ప్రశ్నించాలని జగన్మోహన్ రెడ్డినీ డిమాండ్ చేస్తున్నాం. సవాలు విసురుతున్నాం! పెద్ద సభలు పెట్టి జనాన్ని తోలి సిద్ధమా! అని గొంతు చింపుకోవడం కాదు, అసెంబ్లీకి రావడానికి సిద్ధమా అని



సూటిగా ప్రశ్నిస్తున్నాం. నువ్వు ప్రశ్నించేదేదో అసెంబ్లీ కొచ్చే ప్రశ్నించాలని సవాల్ విసురుతున్నాం. పైగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలైతే వెన్నుపోటు దినోత్సవంగా జరుపుకోవాలని సజ్జల వాగుతున్నాడు. 2024 ఎన్నికల్లో ప్రజలు చితకగొట్టి 11 సీట్లు ఇచ్చినప్పటికీ కూడా బుద్ధి రాకుండా వెన్నుపోటు అనే మాట్లాడుతున్నారు. తన రాజకీయ బిక్ష పెట్టినటువంటి కాంగ్రెస్ పార్టీని, సోనియా గాంధీని వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఎవరిది? అని సూటిగా ప్రశ్నించారు. మళ్ళీ ప్రతిపక్ష హెూదా అడిగితే ప్రజలు తరిమికొడతారని గుర్తుపెట్టుకోవాలని సజ్జలనీ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంద స్వామి, బాలకృష్ణ ఫాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వంశీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



## టెక్నాలజీతోనే సంస్కృత భాషాభివృద్ధి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆధునిక టెక్నాలజీతోనే సంస్కృత భాషాభివృద్ధి సాధ్యమని ఎస్వి వేదిక్ వర్సిటీ వీసీ రాణిసదాశివమూర్తి అన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీలో సాంకేతికత ద్వారా విద్యావ్యవస్థ సశక్తీకరణం, శిక్షాక్షేత్రంలో నూతన సాంకేతిక విధానాలు ఆవిష్కరణలు అనే అంశంపైన అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సంస్కృతంలో ఆధునిక యాప్స్, వెబైసెట్స్ పై అవగాహన అవసరమన్నారు. ఇంగ్లండ్ కు చెందిన డాక్టర్ హెచ్ లూసీ గెస్ట్ మాట్లాడుతూ సంస్కృతం ఎంతో ప్రాచీన భాషని, సంస్కృతంలో విశ్వజ్ఞానం నిక్షిప్తమయ్యి ఉన్నదన్నారు. సంస్కృతాన్ని ప్రతి వ్యక్తి అధ్యయం చేయాలని సూచించారు. అమెరికాకు చెందిన కృష్ణ కీర్తి ప్రభు మాట్లాడుతూ సంస్కృత భాష ఆధ్యాత్మిక తత్వానికి ప్రతీక అని, దీంతో అనేక మానవజీవనవిధానానికి అవసరమైన విషయాలు చాలా చక్కగా వర్ణించబడ్డాయని వివరించారు. సంస్కృతంలోనే ఆధునిక టెక్నాలజీ నిక్షిప్తమైయున్నదని వివరించారు. కంసుని శ్రీకృష్ణుని సంవాదాన్ని వర్ణిస్తూ ఆనాటి సాంకేతికత ప్రాచీన కాలంలోనే సంస్కృతంలో వర్ణించడం జరిగిందని, పద్మవ్యూహప్రక్రియ మహాభారతంలో ఎంత చక్కగా వర్ణించారో, ఆ ప్రక్రియ ఆధునిక యుద్ధవిధానంలో ఉపయోగిస్తే మరింత ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని తెలియజేశారు. విమాన నిర్మాణం, టెస్ట్ ట్యూబ్ బేబి లాంటి అనేక విషయాలు సంస్కృతగ్రంథాలలో వర్ణించారని వివరించారు. ఈ సదస్సులో నేపాల్ ప్రొఫెసర్ టికరమ్ న్యాపానే, డాక్టర్ నవరాజ్ఞాట్లే, ఎన్ఎస్ఈయూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, డీన్లు ప్రొఫెసర్ వెంకటరావు, రజనీకాంత్ శుక్లా, రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, ప్రొఫెసర్ రాధా గోవింధ త్రిపాఠి, కాదాంబిని, అధ్యాపకులు, విద్యారులు పాల్గొన్నారు.

## సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈగా వి.వాసుదేవయ్య బాధ్యతలు

**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు విద్యుత్తు ఆపరేషన్ సెక్షన్ కార్యాలయ అసిస్టెంట్ ఇంజనీర్గా( ఏఈ) వి వాసుదేవయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన సోమవారం నాగలాపురం విద్యుత్తు శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ కు నియామక పత్రాలను అందించారు. ఏర్పేడులో విద్యుత్ శాఖ ఏఈగా వాసుదేవయ్య పనిచేస్తూ గత కొంతకాలంగా సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో సెలవు ముగియడంతో



వాసుదేవయ్య బదిలీపై సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈగా నియమితులు కావడంతో బాధ్యతలు చేపట్టడం జరిగింది. కాగా గత ఏడాదిన్నరగా ఇక్కడ రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై స్పందించిన ఉన్నత అధికారులు రెగ్యులర్ ఏఈగా వాసుదేవయ్యను నియమించారు. రెగ్యులర్ ఏఈ నియామకంపై విద్యుత్ వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా వైద్య పరీక్షల తేదీల్లో మార్పులు : ఎస్పీ

**చిత్తూరు (క్రైమ్), మేజర్న్యూస్:** చిత్తూరు జిల్లాలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల వైద్య పరీక్షలు సెప్టెంబర్ 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన తేదీల్లో కొంత మార్పు చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మంగళవారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. 05-09-2025న వైద్య పరీక్షకు హాజరుకావలసిన పురుష అభ్యర్థులు ( సివిల్ అండ్ ఎపిఎస్పీ) రిజిస్ట్రేషన్ నంబర్లు 4094065 నుండి 4174863 వరకు గల వారు ఇప్పుడు 08-09-2025న హాజరుకావలసి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, 07-09-2025న పరీక్షలకు హాజరుకావలసిన పురుష అభ్యర్థులలో రిజిస్ట్రేషన్ నంబర్లు 4254681 నుండి 4344024 వరకు గల వారి పరీక్ష తేదీని 09-09-2025కు మరియు రిజిస్ట్రేషన్ నంబర్లు 4347758 నుండి 4504895 వరకు గల వారి పరీక్ష తేదీని 10-09-2025కు మార్చినట్లు చెప్పారు.





## నాగ పడగలు వితరణ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం దాతలు నాగపడగలను వితరణగా అందజేశారు. విజయవాడకు చెందిన పల్లార రాజు రాగి రేకుపై బంగారు తాపడం చేసిన రూ. 1, 22,000ల విలువగల రెండు నాగ పడగలను, ద్రాక్షారామానికి చెందిన పూర్ణచంద్రరావు రాగి రేకుపై బంగారు తాపడం చేసిన రూ. 1,22,000 విలువ గల రెండు నాగ పడగలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయాధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి క్లినిక్ల పై దాడులు

**– ఆర్.ఎం.పి పి.ఎం.పి క్లినిక్లలో ప్రజల చికిత్స మాత్రమే చేయాలి**
**– జిల్లా ఇమ్యూనిజేషన్ ఆఫీసర్, హనుమంతరావు**

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఆర్ఎంపి క్లినిక్లలో ఇంజక్షన్, ఆపరేషన్, స్టెరాయిడ్స్ వంటివి వాడితే కఠినమైన చర్యలు తప్పదని జిల్లా ఇమ్యూనిజేషన్, జీడి నెల్లూరు నియోజకవర్గ ప్రోగ్రాం ఆఫీసర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ లో ఉన్న ఆర్ఎంపి ,పిఎంపి క్లినిక్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.ఎం.పి పిఎంపి క్లినిక్ లలో ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అలా కాకుండా ఇంజక్షన్ ఆపరేషన్ స్టెరాయిడ్ వంటి వాడితే కఠినమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. పుల్లూరు క్రాస్ రోడ్ లో నాలుగు ఆర్ఎంపీ క్లినిక్లను తాత్కాలికంగా సీజ్ చేసినట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల తోనే ఆర్.ఎం.పి ,పి.ఎం.పి క్లినిక్లపై దాడులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.



## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా చండీ హెూమం



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి ఆలయంలో చండీ హెూమం నిర్వహించడం జరిగింది. పవన్ కళ్యాణ్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యంకు శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టేసాయి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రజలు కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. జనసేన పార్టీ సిద్ధాంతాలైన నీతి, నిజాయితీ, ప్రజలు సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న అవిశ్రాంత కృషిని పురస్కరించుకొని, ఈ చండీ హెూమం ద్వారా ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించాలని, ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి, జనసేన నాయకులు గరికపాటి చంద్రకుమార్, మహేష్, విజయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డు ఇప్పించండి సార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** వెటర్నరీ కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసి వారికి గుర్తింపు కార్డులు ఇప్పించా లని ఆప్కాస్ యూనియన్ కోరారు. ఈ మేరకు మంగళ వారం వెటర్నరీ రిజిస్టర్ డాక్టర్ ఆర్ వినూ ఉద్యోగులతో కలసి ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, వెటర్నరీ యూనియన్ కార్యదర్శి బి మునిరాజు, ఉపాధ్యక్షులు గంగయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్కాస్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ గత నాలుగు సంవత్సరాల నుంచి జీతాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తించడం లేదని, దీనివల్ల చాలామంది ఉద్యోగులు నష్టపోతున్నారని వాపోయారు. మంది ఎక్కువ మజ్జిగ పలసన అన్న విధంగా జీతం తక్కువ చాకిరీ ఎక్కువ అయిన వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. అలాగే ఉద్యోగస్తులకు రేషన్ కార్డులు తొలగించడంతో వితంతు పెన్షన్ రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తల్లికి వందనం రైతుబంధు ప్రభుత్వం నుంచి వచ్చే ఏ సంక్షేమ పథకం అందరం లేదని తెలియజేశారు. ఇందులో వెటర్నరీ యూనియన్ నాయకులు సుభాన్. నందకిషోర్, బాబు, మురళి నాయుడు, గురు కుమార్, ఆప్కాస్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.



## మహిళా వర్సిటీలో ఎంఏ కోర్సులకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ 2025-26 విద్యా సంవత్సరానికి మాస్టర్ ఆఫ్ కామర్స్, ఎంఏ తెలుగు, మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (సంగీతం) డిప్లొమా ఇన్ మ్యూజిక్ (సంకీర్తన, వర్ణం, అన్నమయ్య అంతరంగం)లో ప్రవేశానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం అరుణ తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారం, అర్హత ఫీజు నిర్మాణం కోర్సు తదితర వివరాలు యూనివర్సిటీ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తులకు సెప్టెంబర్ 30 వరకు, స్పాట్ అడ్మిషన్లు అక్టోబర్ 15 వరకు వరకు దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. మరింత సమాచారానికై యూనివర్సిటీ వెబ్ సైట్ సందర్శించాలని, పూర్తి వివరాలకు ఈ క్రింది వివరాలకు ఈ క్రింది 0877-2284524, 81217874152 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## నేటితో ముగియనున్న డిగ్రీ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** జిల్లాలో డిగ్రీ కోర్సులలో ప్రవేశాల దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు బుధవారంతో ముగియనుంది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రెండు పర్యాయాలు రిజిస్ట్రేషన్ గడువును పొడిగించిన ఉన్నత విద్యామండలి బుధవారం రిజిస్ట్రేషన్కు తుదిగడువును విధిస్తూ 5వ తేదీన వెన్ఆప్షన్ల మార్పులు చేర్పులకు అవకాశం కల్పించింది. 8వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందని ఉన్నత విద్యామండలి రీవైజ్డ్ షెడ్యూల్ విడుదల చేసింది. 9వ తేదీ నుంచి డిగ్రీ ప్రభుత్వ, ప్రైవేటు, టీటీడీ కళాశాలల్లో తరగులు ప్రారంభమవుతాయని ఆ ఉత్తర్వులలో పేర్కొంది.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

**సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం.. కేసు నమోదు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఇంట్లో నుండి బయటకు వెళ్లిన బాలిక అదృశ్యమైంది. ఈ ఘటన మండలంలోని బంగారమ్మ పేట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని బంగారమ్మ పేట గ్రామానికి చెందిన కట్టా వెన్నెల (14) సెప్టెంబర్ నెల 28 వ తేదిన ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో, బంధువులు, స్నేహితులు వద్ద గాలించారు. ఆచూకీ తెలియకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై కె నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ

**పుంగనూరు, మేజర్న్యూస్:** పట్టణంలో విశ్రాంత డిఎస్పి, సీనియర్ తెలుగుదేశం నాయకులు సుకుమార్ బాబు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకుల లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మార్ట్ కార్డు ల పంపిణి కార్యక్రమంలో భాగంగా స్టోర్ ఇన్చార్జ్ గణేష్తో పాటు బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు, నాయకులుచంద్రశేఖర్ రాజు, మఠం బాబు,టీవీఎస్ ప్రసాద్, తెలుగుదేశం నాయకులు,లక్ష్మణ రాజు,తేజ కుమార్,రవి కుమార్,జనసేన నాయకులతో కలసి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డు లతో పాటు గా వృద్దులకు మహిళలకు యాపిల్స్ పంపిణి చేశారు.

## బర్డ్స్ హాస్పిటల్ కి వెళ్లి పెన్షన్ అందించిన రజిత

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** తిరుపతి బర్డ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పుల్లూరు ముని లక్ష్మికి కోమరుకుంట సచివాలయం హార్టికల్చర్ అసిస్టెంట్ గీత మంగళవారం హాస్పిటల్కి వెళ్లి పెన్షన్ అందజేశారు. ఇనాం కొత్తూర్ పంచాయతీ ఆయనగారిపల్లి గ్రామానికి చెందిన ముని లక్ష్మి బర్డ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న హార్టికల్చర్ అసిస్టెంట్ రజిత తిరుపతి బర్డ్స్ హాస్పిటల్ కి వెళ్లి పింఛన్ అందజేయడం పట్ల పలువురు అభినందించారు.



## కల్పవృక్షం.. కొబ్బరిచెట్టు

**- ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు**

**కుప్పం,మేజర్ న్యూస్:** ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని పురస్కరించుకొని కుప్పంలో భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కుప్పం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో జరిగిన ఈ వేడుకలో కొబ్బరి ఉత్పత్తులు,విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రదర్శన, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భం





గా చైర్మన్ పి.ఎస్. మునిరత్నం మాట్లాడుతూ "కొబ్బరి సాగును అభివృద్ధి చేసి, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతుల ఆదాయం పెంపుదలకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కుప్పం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను రైతులు మరింతగా వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పీ ఎస్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్, కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రెస్కో చైర్మన్ ప్రతాప్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శరవణ, సత్యేంద్ర శేఖర్,ఆనంద్ రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, చిన్నికృష్ణ ,చలపతి,చౌడప్ప, చంద్రకళ, మోహన్ రావు, న్యాయవాది మునస్వామి శెట్టి,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## చిత్తూరు సంతపేటలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**చిత్తూరు(అర్బన్), మేజర్న్యూస్:** పట్టణంలోని సంతపేటలో ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ వీరం వినోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జనసేన



రాష్ట్ర కార్యదర్శి, పి.ఓ.సి సభ్యురాలు ఆరని కవిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవం అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, ప్రజలతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేదలకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సంతపేట రాజేష్, అంజాద్, ముబారక్, ఖాదర్, కుమార్, దుర్గా, నాని, నరసింహ, మోహన్ కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**పెళ్లకూరు మేజర్న్యూస్:** నాయుడు పేట పూతల పట్టు 71 వ జాతీయ రహదారిపై స్వర్ణముఖి నది అపార్ట్మెంట్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసు కుంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కె. నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదాన్ని పరశీలించారు. ఎస్సై తెలిపిన వివరాలు మేరకు మండలంలోని మోదుగులపాళెం గ్రామానికి చెందిన దువ్వూరు చెర్రీ (19) నాయుడుపేట నుండి తన స్వగ్రామానికి స్కూటీ పై తిరిగి వెళ్తుండగా స్వరముఖి అపార్ట్మెంట్ దగ్గర వెనుక వస్తున్న లారీ ఢీ కొంది. దీంతో ద్విచక్ర వాహన దారుడు దువ్వూరు చెర్రీ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని పోస్ట్ మర్టం నిమిత్తము నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. యుక్త వయసు గల వ్యక్తి మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

## ప్రజల ఆరాధ్య దైవం వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**- అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివా సులు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ రోజు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వవర్ధంతి సందర్భంగా నియోజవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో వైయస్ రాజశేఖర్ రెడ్డికి పాలాభిషేకం పుష్పాభిషేకం , అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, యశ్వంత్ రెడ్డి, కొత్తపాటి శ్రీనివాసులు, షేక్ సిరాజ్ భాష,శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, పటన్ ఫరీద్, సాధనమన్న రాయల్, మొగరాల గణేష్, షేక్ జిలాని భాష, భాస్కర్ ముదిరాజ్,ఆర్కార్డు ముత్తు , పూడి రవికుమార్, లీల కుమార్, పుట్టం రాజా ముదిరాజ్, షేక్ అస్లాం, షఫీ, ఫజల్, గఫూర్, షబ్బీర్ ,కోగిల సుబ్రహ్మణ్యం నాయుడు, మేస్త్రి బ్రహ్మయ్య, బాల్ శెట్టి విజయ్ శేఖర్, షఫీ, రామ్మూర్తి, పులి రామచంద్ర, ఆవులపాటి శ్రీనివాసులు, ఆర్కాడ్ శేఖర్, వల్లం గోపి,వేలూరు రమేష్, ఆరిఫ్, మధు రెడ్డి,జయ కృష్ణ, చింతామణి, ముని కృష్ణారెడ్డి, ఆర్కార్డు శంకర్, పెరుమాళ్ చౌదరి, కంచి గురవయ్య, గణేష్, గంగాధరం, గోపాల్ యాదవ్, జీవికే రెడ్డి, పసల సుమతి, సునీత సింగ్, సాగర్ బి, షర్మినార్ ఠాగూర్, భారతి,మణి నాయుడు, కన్నలి భాస్కర్ రెడ్డి, గరిట రెడ్డి, అంకయ్య, పెరుమాళ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, జగదీశ్వర్ రెడ్డి, నాగేంద్ర, కృష్ణమూర్తి, కన్నలీ సుబ్రహ్మణ్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి

**- అభివృద్ధికి దిక్సూచి వై.యస్ రాజశేఖర్ రెడ్డి**

**- జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు**

**వి.కోట, మేజర్న్యూస్:** మండలంలో ఉమ్మడి రాష్ట్రాల దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు వి.కోట పట్టణంలో ఘనంగా జరిగాయి. వి.కోట పట్టణంలో వై.యస్ సర్కిల్ నందు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందించారని కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శి పిఎన్. నాగరాజు మాట్లాడుతూ వై.యస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రాలకు సంక్షేమ పథకాలు అందించిన రథసారధి పేదల పెన్నది వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్



సలహాదారుడు గౌస్, వైస్ యం.పి.పి డా,తమీమ్ ఖాన్,లక్ష్మారెడ్డి మండల యూత్ ప్రెసిడెంట్ పవన్కుమార్ గౌడ, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ దవనం, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి వేణు ఆచారి,పూల నాగరాజు,టైలర్ రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, కృష్ణ, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం జన్మదినం సందర్భంగా సైకిళ్లు పంపిణీ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మంగళవారం తిరుపతిలోని ఉత్తమ విద్యార్థులకు ఇద్దరికీ చేరుకుల నీలాద్రి ఆధ్వర్యంలో సైకిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, జనసేన నాయకులు డాక్టర్ హరిప్రసాద్, నాయకులు బడి సుధా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కాలనీ స్మార్ట్ కార్డ్ పంపిణీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** సీఎం నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగా ధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ సూచనల మేరకు స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణీ కార్యక్రమం డోర్ టు డోర్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ముస్లిం మైనారిటీ సోదరులు నియాజ్,యాకూబ్ ఖాన్, సందాని,ఫయాజ్, తాజుద్దీన్, ఇర్ఫాన్ బాషా, సచివాలయం సిబ్బంది రవి, అమృత, రమ్య పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కు నివాళులర్పించిన మాజీ ఎంపీ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** దివంగత మాజీ సీఎం వైఎస్ రాజ శేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరిం చుకొని పుంగనూరు స్థానిక మున్సిపల్ బస్టాండ్ లోని వైఎస్ ఆర్ విగ్రహానికి చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రాప్రజ లకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ ఛైర్మన్ అలీమ్ బాషా, ఎం.పీ.పీ భాస్కర్ రెడ్డి, కొండవీటి నాగభూషణం, వెంకట్ రెడ్డి యాదవ్, రాజశేఖర్ రెడ్డి , కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులుపాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతులకు నోటు పుస్తకాల వితరణ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి సందర్భంగా మంగళవారం పుంగనూరు వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో భవిత స్కూల్ నందు ప్రత్యేక ప్రతిభావంతులైనటువంటి విద్యార్థులకు పెన్నులు, నోటుపుస్తకములు, చాక్లెట్స్ ,బిస్కెట్స్ ను వాసవి క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు అమరావతి సురేష్ కుమార్, అమరావతి రామకుమార్, బొగ్గరపు కృష్ణమూర్తి, సకల రాజేంద్ర భవిత స్కూల్ ఉపాధ్యాయులు వెంకటరమణ ,బిందు, విభిన్న ప్రతిభావంతు లైన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ఆరాధ్య దైవం వైయస్సార్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పేద ప్రజల ఆరాధ్య దైవం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని వైఎస్ఆర్సిపి చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు మంగళవారం ఆయన 16వ వర్ధంతిని పురస్కరించుకొని నెన్నూరు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవి,బ్రహ్మానంద రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ రాని, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు భాను కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు గిరిధర్ రెడ్డి, సిద్ధమని రెడ్డి ,యోగానంద రెడ్డి, యశ్వంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, మండల వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు జ్యోతమ్మ, మండల వైఎస్ఆర్సిపి ఎస్ ఎస్ ఎల్ అధ్యక్షులు వెంకటేష్, అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన యాదవ్, రాయల్ చెరువు సర్పంచ్ మురగయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, దేవరాజు రెడ్డి, నిరంజన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కిరణ్ రామిశెట్టి ఆధ్వర్యంలో అన్నదానం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఏర్పేడు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కిరణ్ రామిశెట్టి ఆద్వర్యంలో మండల పంచాయతీ నాయకులు అధ్యక్షతన వికృతమాల అభయక్షేత్రం ఆనాథా శ్రమంలో కేక్ కటింగ్, అల్పాహారం విందు, జన్మదినం వేడుకలు నిర్వహించారు. పాపా నాయుడు పేటలో కేక్ కట్, రక్తదానం, అన్నదానం, అనేక పంచాయతీల్లో జనసేన నాయకులు కేక్ కటింగ్, అన్నదానం, సేవాకార్యక్రమాలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.మునికుమార్ రాయల్, పి.వంశీకృష్ణ, సి.వినోద్, ప్రధాధ కార్యదర్శులు ఎస్.వరదరాజులు, ఎం.భానుచంద్ డి.శ్రీనివాసులు, బి.సురేంద్ర, ఎన్.చంద్ర, జనసేన మండల నాయకులు పి.శివ శంకర్, వెంకటాచలపతి, వి. యువరాజు,జి. విజయ్, కె.సురేష్, కె.అయ్యప్ప, పి.మోహన్, పి.సుధీర్, ఎల్.సంజీవ్, డి. సురేష్, సుధాకర్, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటాం: ఎమ్మెల్యే ఆరణి

**- ఘనంగా తిరుపతి నగర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రమాణ స్వీకారం...**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యేగా తాను గెలుపొందడంలో నాయీ బ్రాహ్మణులు ఎంతో సహకరించారని, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొ రేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులు అందరూ ఐక్యంగా కలిసికట్టుగా ఉంటే మీ సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో నాయీ బ్రాహ్మణులకు తిరుమల కళ్యాణకట్ట శ్రీవారి సేవకు అవకాశం కల్పించడమే కాకుండా, ఆదరణ పథకం కింద పనిముట్లు, బీసీ కార్పొ రేషన్ కింద రుణాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఏపీ ధనవంత్రి నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ సిబ్యాల సుధాకర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యుల చేత రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గల్లాదాము, కోశాది .కారి ఉప్పలపాటి శివయ్య, ఉపాధ్యక్షుడు వడ్లమూడి కమల్, గౌరవాధ్య క్షులు అవిలాల మునికృష్ణయ్య, తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షులు కన్నమడుగు రామనారాయణ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ విద్యావేత్తల ఫెడరేషన్ అధ్యక్షులు చెర్లోపల్లి శంకర్,రాష్ట్ర క్షర వృత్తిదారుల సంఘం అధ్యక్షులు గంగులప్ప, బీసీ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య, నెల్లూరు నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు రాము, నగరి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పరమశివం తదితరులు పాల్గొన్నారు.



## భక్షక పాలన పోయింది.. ప్రజా రక్షణ పాలన వచ్చింది

**- స్మార్ట్ రైస్‌కార్డులు పంపిణీ చేసిన ప్రేమ్ కుమార్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎన్. కొత్తపల్లిలో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు ప్రేమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భక్షక పాలన పోయింది..ప్రజా రక్షణ పాలన వచ్చింది అని.. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలం దరూ సుఖ సంతోషాలతో వున్నారని తెలిపారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన రేషన్ కార్డులును ప్రజలకు చూపిస్తూ...జగన్ వాళ్లు ఇం టిలో నుంచి తెచ్చి బియ్యం ఇచ్చేలా బియ్యం కార్డు లో ఫోటోలు వేసు కున్నారని విమర్శించారు. అదే విధంగా ప్రజలకు వారసత్వంగా వున్న భూములకు సంబంధించి రైతు పాస్ పుస్తకాలు పై ఫోటోలు, ఆఖరుకు రీ సర్వే పేరును సర్వే రాళ్లు పై తన ఫోటోలు వేసి వేలాది కోట్ల రూపా యలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారు అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలుకు తమ పార్టీ రంగులు వేయించారాని జగన్ ఈ రాష్ట్రాన్ని, కుక్కలు చింపిన విస్తరిలా ఇష్టానుసారం పరిపాలించార న్నారు. టీడీపీ ప్రభుత్వం పేదల సేవలో అంటూ ప్రతినెల క్రమం తప్పకుండా పెన్షన్లు ఇస్తూ..తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తీ పథకం ద్వారా మహిళలుకు ఉచిత బస్సు, అన్నాక్యాంటిన్ వంటి పథకాలతో పాటు అన్ని వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమ లు చేస్తున్నది అని అన్నారు. ఈ మంచి ప్రభుత్వంను ఆశీర్వదిస్తూ గ్రా మాలకు, గ్రామాలు ఏకం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో కుప్పం ఎమ్మెర్వో చిట్టి బాబు, స్థానిక సర్పంచ్ రాజశేఖర్ క్రిష్ణయ్య, నాయకులు వెంకటేష్, నాగరాజు, విజయ్‌కుమార్, బాల క్రిష్ణ, కదిరప్ప,సంతూరు, మణి,హైదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## విద్య అందరికీ సమానమే
## ఇష్టపడి చదివితే పలితం సాధించ వచ్చు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** చదువు అనేది అందరికి సమానమే కష్టంతో కాకుండ కష్టపడి ఇష్టంతో చదివితే పలితం దక్కుతుంది . తల్లి తండ్రులకు గ్రామానికి గౌరవం పెరుగు తుంది అనడానికి నిదర్శనం. సూళ్లూరుపేటలోని తీర ప్రాంతంలోని ఓ మారుమూల గ్రామం అయిన పేర్నాడు, పంచాయితీ లో ఉన్న దళిత కుటుంబానికి చెందిన నిమ్మల అలివేలమ్మ కుమారుడు నిమ్మ ల శ్రీరాములు, 2025 డిఎస్సి పరిక్ష పలితాల్లో యస్ఎ ఇంగ్లీష్ లో 4వ ర్యాంక్ సాధించాడు. అంతే కాకుండా టిజిటి ఇంగ్లీష్ లో 13 ర్యాంక్ పిజిటి ఇంగ్లీష్ లో 31వ ర్యాంక్ పిజిటి. సోషల్ 129. యస్ఎ సోషల్ 162 వ ర్యాంక్ సాధించి చదువు అనేది ఎవరి సొత్తు కాదని నిరూపించిన శ్రీరాములను తీర ప్రాంత ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లా డుతూ మా అమ్మ కూలీ నాలి చేసి నా మీద నమ్మకంతో నున్ను చది వించిన అమ్మకు జీవిత కాలం రుణపడి ఉంటాను అని కన్నీళ్ళు కారుస్తూ తన సంతోషాన్ని తెలియపరిచారు. అదే విధంగా 'దళితుల ఆశా జ్యోతీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నీ స్పూర్తిగా తీసుకుని పరిక్ష పరి తాల్లో ఉత్తమ పలితాలను సాధించిన శ్రీరాములు ఇంకా ఇలాంటి పలితాల్లో మరెన్నో సాధించి ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పేదల గుండెచప్పుడు వైయస్సార్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల హృదయాలలో జరగని స్థానంతో పేదల గుండెచప్పు డుగా డాక్టర్ వైయస్సార్ నిలిచా రని వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్య క్షులు ప్రేమ్ కుమార్ తెలిపారు. ఎస్వీయూలోని ప్రకాశం భవనం వద్ద వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ విద్యార్థుల తో కలిసి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవ లను స్మరిం చుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యకు చేరువ చేసిన మహానేత డాక్టర్ వైయస్సార్ అని కొనియాడారు. రాజన్న ఆలోచనలు ఆశయాల ను జగనన్న రూపంలో ప్రజలకు అందించారన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ ఆర్ విద్యార్థి విభాగం నాయకులు ముని, సతీష్ రెడ్డి, సాయి, లిఖిత్, హేమంత్, మహేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "కృష్ణ" ఆగడాలు భరించలేకున్నాం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న "తాండవ కృష్ణ" నీ ఆగడాలును ఉద్యో గులుగా తాము భరించలేక ఉన్నామని, ఆయన ఆగడాలకు హద్దులు లేకపోవడంతో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఏఈ శ్రీనివాసరావు, తోటి ఉద్యోగులు ఆవేదన చెందారు. ఈ మేరకు మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ తాండవకృష్ణ బాధ్యతలు చేపట్టిన రోజు నుండి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధపడ్డారు. వాటర్ వర్క్స్ విభాగంలో ఏఈగా పనిచేస్తున్న తనను కక్ష సాధింపు చర్యల్లో భాగంగా శానిటరీ విభాగానికి బదిలీ చేయడం దారుణమన్నారు. తాండవ కృష్ణ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇటు వర్సిటీ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అసత్యాలను అధికారులకు చేరవేసి వర్సిటీని తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇలాంటి వ్యక్తిపై యూనివర్సిటీ అధికారులు తక్షణం విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేఖత రాకమునుపే ఆయనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కి జన్మదినం శుభాకాంక్షలు

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి జనసేన పార్టీ అధినేత, మన అందరి జనహృదయ నేత శ్రీ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సంధ ర్భంగా శ్రీకాళహస్తి పట్టణం గవర్న మెంట్ ఏరియా హాస్పిటల్‌లో జనసేన నాయకులు కొట్టేసాయి, గరిక పాటి చంద్ర, విజయ్ కుమార్, మాధవ మహేష్, కుమార్, చిరంజీవి, లీల మిత్రబృందం నిర్వహించిన సేవా కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాణిపాకంలో గజ వాహనంపై గణనాథుని వైభవం



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో ఈనెల 27 వతేది బుధవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి వివిధ రకాల విద్యుత్ దీపాలతో వివిధ రకాల పరిమిళ పుష్పలతో అలంకరించినగజ వాహనంపై వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవ మూర్తులు ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈమేరకు ఆలయవరుస ఉభయదార్లు అయిన కాణిపాకం గ్రామానికి చెందిన వాన్నియర్ వంశస్థులు ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు వివిధారకాల పరిమిళసుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. ఆలయ గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయదార్లు గర్భాలయం, అంత్రాలయం,అర్ధ మండపం, అణివేటి మండపం, సుభధ మండపం వంటి ప్రదేశాలలో వివిధారకాల పరిమిళ విదేశ పుష్పాలతో,మామిడి తోరణాలతో, అరటి బొద్దెలుతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తరువాత రాత్రి వివిధారకాల పరిమిళ పుష్పాలతో,రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదివ్య మానంగా అలంకరించిన గజవాహనం పై సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం గ్రామ పురవీధులు గుండా బాణసంచాలు పీలుస్తూ మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఉరేగుంచారు. అలాగే ఆలయ ఉభయదార్లు గ్రామోత్సవంలో కళాశాలను తీసుకొచ్చి స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓలు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు,కోదండపాణి,వాసు,ప్రధాన అర్చకులు యన్. సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్,రాఘవేంద్ర, ధర్మేశ్వర్ గురుకుల్, ఉన్నికృష్ణ, రవి, వేదపండితులు బంగారు పెద్దశేష వాహన ఉభయదార్లు వివిధ సూధురా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

### కాణిపాకంలో ఘనంగా రథం ప్రతిష్ట

కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లో గత నెల 27 వతేది బుధవారం నుంచి అత్యంత జరుగుతున్న స్వామివారి వార్షికబ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 3 వతేది బుధవారం వైభవ పితంగా జరుగనున్న స్వామి వారి రధోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం రధకలశం, రథ సారథి, రథం గొడుగుకు ప్రత్యేక పూజలు చేసి రథం మీద ప్రతిష్ఠంచ



ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో పెంచల కిషోర్ , ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు, సూపర్ డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్లు, బాలాజీ నాయుడు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.



# పేదింట విరిసిన విద్యా కుసుమం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామం హరిజనవాడ నందు దళిత కుటుంబానికి చెందిన ఇన్నమాల వెంకట రమణయ్య శ్రీలత దంపతులకు ప్రథమ పుత్రిక అయినటువంటి ఇన్నమాల జనని ఇటీవల కూటమి ప్రభుత్వం విడుదల చేసినటువంటి నీట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా 3200 ర్యాంకు సాధించి నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల నందు ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. ఈ విషయం తెలుసుకున్నటువంటి స్థానిక టిడిపి నాయకుడు దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా విద్యార్థినిని, వారి తల్లిదండ్రులను సత్కరించి, తన వంతు సహాయంగా రూ.10వేలు చెక్కును అందించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, పెంచలకోన మాజీ దేవస్థానం చైర్మన్ తానంకి నానాజీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారాలతో మీ కుటుంబానికి ఎలాంటి ప్రభుత్వ సహకారం అయినా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు, దువ్వూరు రామచంద్ర రెడ్డి తెలుగు మహిళా మాజీ అధ్యక్షురాలు చెరుకూరు పద్మజ, ఉపాధ్యక్షుడు చెరుకూరు వినోద్, సాగునీటి సంఘం అధ్యక్షుడు చాకిరి లక్ష్మీనరసింహం, ఉపాధ్యక్షుడు దేశయ్య ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్, మరియు గ్రామ టిడిపి కార్యకర్తలు, యూత్ సుధాకర్ హరికృష్ణ, దయాకర్ , ప్రసన్న, వాసు, సుబ్రహ్మణ్యం, వెంకయ్య, మనోజ్, మండలయ్య కే.సుధీర్, సుధీర్, సుమన్, శ్రీనివాస్ తేజ పాల్గొని విద్యార్థిని జననీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఎస్వీయూ 71వ వ్యవస్థాపక దినోత్సవం ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ఎందరో మహనీయులు ఎంతో ఉన్నత లక్ష్యంతో యూనివర్సిటీని స్థాపించారని తెలిపారు. ఎంతోమందిని ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దడంలో యస్వీయూ ఎంతో కృషి చేసిందని తెలిపారు. బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ఎంతో ప్రగతిని సాధించిందని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపును సంతరించుకుందన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులు అందరూ ఐక్యంగా యూనివర్సిటీ అభివృద్ధికి ప్రయత్నం చేయాలని కోరారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాన్ టీచింగ్ అసోసియేషన్ క్రీడా సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగి విజయ్ కుమార్ మిమిక్రీతో అందరినీ అలరించారు. మరో ఉద్యోగి అన్నమయ్య వేషధారణతో ఆహుతులను ఆకట్టుకున్నారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథులచే బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్ చంద్రయ్య, నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గుర్రంకొండ శ్రీధర్, నెల్లూరు సుబ్రహ్మణ్యం, మురళి, పలువురు ఉద్యోగులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.









# అమ్మవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

(మొదటిపేజీ తరువాయి)

అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. ఈ కారణంగా ఆర్జిత సేవలైన కల్యాణోత్సవం, ఊంజలసేవను టిటిడి రద్దు చేసింది.



**4న అంకురార్పణ....** పవిత్రోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 4న గురువారం సాయంత్రం 5.30 – 7.30 గంటల వరకు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచంవంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలిసి తెలియక ఇటువంటి దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడురోజులు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 5న పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 6న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750 చెల్లించి గృహస్తులు పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు.

**ఆర్జితసేవలు రద్దు....** సెప్టెంబరు 4న అంకురార్పణం సందర్భంగా కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. సెప్టెంబరు 5న శుక్రవారం తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 6న శనివారం అభిషేకానంతర దర్శనం, ఉదయం బ్రేక్ దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 07న ఆదివారం ఉదయం బ్రేక్ దర్శనం, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేశ్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.పెనుమూరు, 2.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఘనంగా వైఎస్సార్ జయంతి



**కుప్పం, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కుప్పం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ ఆవులు గోపి, కుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునుస్వామి, కుప్పం మున్సిపల్ అధ్యక్షులు నిజాముద్దీన్, శాంతిపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి.నంజప్ప, గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణప్ప, రామకుప్పం అధ్యక్షులు సుబ్రమణ్యం, వడ్డేపల్లి పలని, కొత్తపేట సుందరమూర్తి, కర్లఘట్ట మునిరామయ్య తదితరులు పాల్గొని వైయస్సార్‌ను స్మరించుకున్నారు. నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన సంక్షేమ మార్గంలో తాము నడుస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

## సూళ్లూరుపేటలో వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలో అందరి వాడు పేద ప్రజల ఆశాజ్యోతి , రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వర్ధంతి ని పురస్కరించుకొని సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు వైయస్ ఆర్ కు మంగళవారం ఘనంగా నివాళి సమర్పించారు, ముందుగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందరి వాడు వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి అల్లూరు అనిల్ రెడ్డి పూలమాల వేసి నివాళి సమర్పించారు. ఈ కార్యక్రమం లో డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, పట్టణవైసీపీ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి,కౌన్సిలర్ బందిలి మహేష్ వైసీపీ నేతలు అల్లూరు రమేష్ రెడ్డి, చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, అలవల సురేష్ ,చిలకా యుగంధర్ , ఐతా శ్రీధర్ ,కాకి శ్రీరామమూర్తి,తుపాకుల ప్రసాద్, బద్దెపూడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని మండలంలోని వైయస్సార్సీపి నాయకులు కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రమైన వెదురుకుప్పంలోని వైయస్సార్ విగ్రహం వద్ద వైసీపీ శ్రేణులు నివాళులర్పించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా మండలంలోని పచ్చికాపలం, వైయస్సార్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో, గంటవారిపల్లి, జక్కిదొన, దేవళం పేట ప్రధాన కూ డల్లో వైయస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలంలోని వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పెద్దపంజాణిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీనవర్గాలకు ఆయన చేసిన సేవలను స్మరించుకొని నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాగారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శంకరప్ప, వైస్ ఎంపీపీ జి డి బాబు, సీనియర్ నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి తమ్మిరెడ్డి, సర్పంచులు కుమార్ రెడ్డి, రవికుమార్, డాక్టర్ జాఫర్, దేవసేనమ్మ, భాస్కర, చంద్రశేఖర్, పృథ్వి, మోహన్ రెడ్డి , గురుమూర్తి, సుబ్రమణ్యం, యువత అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి, ఎర్రబల్లి శ్రీనివాసులు, కృష్ణారెడ్డి మరియు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజానేత వైఎస్ రాజశేఖరరెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు**
**- ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలు అందరికీ ఆదర్శమని నేటికీ ప్రజానేతగా అందరి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు చెప్పారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రజారంజక పాలన అందించారని చెప్పారు. పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేశారని తెలిపారు. అంతేకాకుండా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ పథకం, 108 వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన అడుగు జాడల్లో నడస్తూ ప్రజా సంక్షేమం కోసం తపిస్తున్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ కు ప్రజలు అండగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఏఐసీసీ బీసీసెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీ కృష్ణ, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ లు మాట్లాడుతూ ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ ఎందరో గొప్ప నాయకులను అందించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేము, అభివృద్ధి కి వైఎస్సార్ ఎంతో పరితపించారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి డిస్ట్రిక్ట్ ఎస్టి విభాగం అధ్యక్షులు జ్యోతిశ్వర నాయక్, తిరుపతి సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, తిరుపతి జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ ఫయాజ్, తిరుపతి సిటీ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం అధ్యక్షులు సలీముల్ల, తిరుపతి సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొడుగు చింత గోపి తదితరులు పాల్గొన్నారు.



**సిపిఐ పోరాటానికి కాంగ్రెస్ మద్దతు:** గంగిరెడ్డుల కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు సిపిఐ చేపట్టిన నిరసన దీక్షకు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మద్దతు ప్రకటించారు. 22 సంవత్సరాలుగా ఓటేరు వద్ద జీవిస్తున్న గంగిరెడ్డుల కుటుంభాలకు తక్షణమే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేంతవరకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు.



## వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించిన వైసిపి నాయకులు

**కుప్పం, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కుప్పం బస్టాండ్ ఆవరణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.పట్టణంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్న పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు.వైఎస్సార్ అమలుచేసిన ప్రజా సంక్షేమ పథకాలతోనే రాష్ట్ర ప్రజలు నేటికీ లాభపడుతున్నారని, ఆయన పేరు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని నేతలు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.డి. హఫీజ్, ఉపాధ్యక్షులు ఎం.ఆర్. మోహన్ రామ్, మునిరాజు పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు మనీ, నాగరాజు, విజయ్ కుమార్, రాజ్ కుమార్ తో పాటు పార్టీ నాయకులు మూర్తి, జై గోపి, సారధి, చిన్న, అవినాష్, అప్పు, ప్రభాకర్, అబ్బాస్, శివ, కొటాలూరు కన్నన్, షబ్బీర్, వేలు, మోహన్ తదితరులు హాజరయ్యారు.

## వైఎస్సార్ సమాధి వద్ద నివాళులు అర్పించిన మండల నాయకులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మహానాయకుడు దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కొల్లాగుంట గ్రామ పంచాయతీ నుండి 2 బస్సులు, కారులో ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్‌కు యాత్రగా బయలుదేరి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్యగాంధి మాజీ సర్పంచ్ మునిక్రిష్ణరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, వైయస్ఆర్ సిపి మండల కార్యదర్శి నందగోపాల్ శెట్టి, వైయస్ఆర్ సిపి మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ లవకుమార్, వైయస్ఆర్ సిపి గ్రామ నాయకులు గురుస్వామి లోకనాథన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న సుమారు 18 నెలల జీతాలు విడుదల చేయాలి

**నగరి, మేజర్ న్యూస్:** పెండింగ్ జీతాలు ఇవ్వకపోతే ఆ కుటుంబాలు ఏ విధంగా బతకాలి , ప్రభుత్వం కార్మిక సమస్యల పైన ఆలోచించి న్యాయం చేయాలి.ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ నగరి ఎంపీడీవో కార్యాలయం దగ్గర మండలంలో పనిచేయు గ్రీన్ అంబాసిడర్ కార్మికులు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ ఆ యూనియన్ జిల్లాఅధ్యక్షులు రాజేంద్రన్ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గ్రీన్ అంబాసిడర్ కార్మికుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. కార్మికుల పంచాయతీల్లో పారిశుద్ధ పనులు చేస్తున్నప్పటికీ గ్రామస్తులు ఆరోగ్య పరంగా కాపాడుకుంటూ పనులు చేస్తున్నప్పటికీ ప్రతి నెల ఇచ్చే 6000 వేతనాన్ని కూడా పూర్తిస్థాయిలో చెల్లించలేదు ఒక్కొక్క కార్మికుడికి 12 నుంచి 18 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు కార్మికులకు జీతాలు పెంచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. జీతాలు ఇవ్వకపోతే ఆ కుటుంబాలు ఏం తిని బతకాలని వాళ్ళ పిల్లల్ని ఏ విధంగా చదివించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలో అభివృద్ధి చేయాలని పంచాయతీల్లో ఎరువులు తయారు చేయాలని అందుకు ప్రతి పంచాయతీలో కూడా గ్రీన్ అంబాసిడర్ కార్మికులను పనిలో పెట్టుకుని పంచాయతీ అభివృద్ధి కోసం పనిచేయాలని ప్రకటించేస్తున్నప్పటికీ అందుకు తగ్గట్టుగా నిధులు కేటాయించడంలో గాని,కార్మికుల వేతనాలు చెల్లించడంలో గాని ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నది. గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే గుర్తింపు కార్డు ఇచ్చి కార్మిక కుటుంబాలు నాదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నగరి ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలు సంబంధించి జిల్లా అధికారులతో మాట్లాడి 15 ఫైనాన్స్ నిధులు వచ్చిన లేక జనరల్ పండు నిధులు వచ్చిన వెంటనే మొదట కార్మికుల వేతనాలు చెల్లించి తరువాత ఇతర పంచాయతీ పనులకు వాడుకుంటామని కావున కచ్చితంగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య , గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రన్ గ్రీన్ అంబాసిడర్ మండల నాయకులు దేశప్ప జోసఫ్ కార్మికులు పాల్గొన్నారు.





## వెంకటగిరిలో ఘనంగా దివంగత సీఎం వైఎస్ఆర్ వర్ధంతి

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలో నివాళులర్పించిన వెంకటగిరి నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పాలనతోరాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్ఆర్ చిరస్మరణీయుడు అని తెలిపారు. అలాగే ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్,108 వంటి ప్రజా ప్రయోజన పథకాలను ప్రవేశపెట్టిన వైయస్సార్ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి కీర్తి గడించారని కొనియాడారు.ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా లేక సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ కేసులకు భయపడేది లేదని,ప్రజల పక్షాన వైసిపి పోరాటం కొనసాగిస్తుందని నేదురుమల్లి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి నాయకులు, కార్యకర్తలు, వార్డ్ కౌన్సిలర్స్ పాల్గున్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కెవిబి పురం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేవీబీపురం జనసేన పార్టీ అధ్యక్షుడు వి. థామస్ అధ్యక్షతన బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్యన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రం లోని సాయి బాబా గుడి దగ్గర ఉదయం 10:00 ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.ముఖ్యంగా సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్‌కి టీడీపీ మండల అధ్యక్షుడు బి. రామంజుల నాయుడుకి, కనపర్తి గోపినాధ్ రెడ్డికిముందు ఉండి జనసేన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్ , కేవీబీపురం టీడీపీ అధ్యక్షుడు బి. రామంజుల నాయుడు, టీడీపీ పార్లమెంట్ రైతు విభాగ అధ్యక్షుడు కనపర్తి గోపినాధ్ రెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి, కళాత్తూర్ మాజీ సర్పంచ్ రజిత గోవర్ధన యాదవ్,ఒళ్లూరు మాజీ సర్పంచ్ వెంకటేష్ , టీడీపీ పాలేగారా సంఘ ఆధ్యక్షుడు వెంకటకృష్ణ,టీడీపీ మాజీ ఎంపీటీసీ కేవీబీపురం మునికృష్ణ , కేవీబీపురం మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ మునికృష్ణ ,నాగరాజు, కంద్రిగ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఢిల్లీ నాయుడు,ఏగువ పుత్తూరు మాజీ ఎంపీటీసీ గోపి,పాతపాలెం బీసీ సెల్ ఆధ్యక్షుడు చంద్రయ్య, టీడీపీ మండల వాణిజ్య విభాగ అధ్యక్షుడు చంద్రయ్య నాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు కేశవుల నాయుడు జరిగింది.



## పేదల పక్షపాతి వైయస్సార్:గొట్టికాటి రవీంద్రారెడ్డి



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పక్షపాతి అని,ఆయన సేవలు ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి అన్నారు. మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మొలకలపూడిలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ మండల కార్యదర్శి షేక్ మాభాషా,నాయకులు మొండెం వెంకటేశ్వర్లు,మడగల మణెయ్య,ఎస్కే రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీల స్థాపనలో వైఎస్ఆర్ కృషి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వెటర్నరీ యూనివర్సిటీ స్థాపనకు కృషి చేసి డాక్టర్ వైఎస్ఆర్ విద్యాప్రదాతగా నిలిచారని వైఎస్సాఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షులు డాక్టర్ ఓబుల్ కొనియాడారు. వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఎస్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్వి వెటర్నరీ కళాశాల పరిపాలన భవనం ఎదుట వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి విద్యార్థిలతో పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీకి 2004 సెప్టెంబర్ 30న వర్సిటీని ఏర్పాటు చేసి రైతు బాంధవుడిగా పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం స్థానం సంపాదించుకున్నారన్నారు. అప్పట్లో వెటర్నరీ కళాశాల స్వర్ణోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై కళాశాలను యూనివర్సిటీగా మారుస్తామని హామీ ఇచ్చి యూనివర్సిటీగా గుర్తింపుని ఇచ్చారని తెలిపారు. రూ. 145 కోట్లు కేటాయించి అభివృద్ధికి బాటలు వేసి రాష్ట్రంలోని సుమారు 35 కళాశఋాలలో 3500 మంది విద్యార్థులు పశువైద్య విద్యనభ్యస్తున్నారని చెప్పారు. 300 పైగా అధ్యాపకుల,. 2500 బోధ నేతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారంటే ఆయన చలువేనని ప్రశంసించారు. ఆరోగ్యశ్రీ ప్రధాతగా, జలయజ్ఞం చేపట్టిన దార్శనికుడిగా ఆయన ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. ఆయన లేని లోటు రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆవేధన వ్యక్తం చేశారు. ఆయన ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం మాజీ రాష్ట్ర కార్యదర్శి మణి, జిల్లా కార్యవర్గ సభ్యులు పార్థసారథి, నేతలు మోహన్ రెడ్డి, వెంకటేష్, ధర్మేంద్ర, కిరణ్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





## వైఎస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వవర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డితో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ రాజకీయాల్లో మహోన్నత మైనటువంటి స్థానంలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు వైయస్సార్. కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుల అపర భగీరధుడిగా,పేద విద్యార్థుల ఆశాకిరణంగా, ప్రజల కోసమే జీవించినటువంటి ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా బిసి అధ్యక్షులు బాలరాజు, విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తడలో ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు



**తడ, మేజర్‌న్యూస్:** ఉమ్మడి తెగులు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు మంగళవారం తడ మండల అధ్యక్షుడు, తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తడ కంద్రిగ బోడిలింగాలపాడు సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్,108 వంటి ప్రజా ప్రయోజన పథకాలను ప్రవేశపెట్టిన వైయస్సార్ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని కెలవి ఆర్ముగం అన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి కీర్తి గడించారని కొనియాడారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా లేక సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ కేసులకు భయపడేది లేదని,ప్రజల పక్షాన వైసిపి పోరాటం కొనసాగిస్తుందని తడ మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం అన్నారు. జనం మెచ్చిన నాయకుడు, ఓటమి ఎరగని ధీరుడు, అపర భగీరధుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్ అని కొనియాడారు. జోహార్ వైయస్ఆర్... జోహార్ వైయస్ఆర్... అంటూ నినాదాలు చేసి ఆయనను స్మరించుకున్నారు. అనంతరం తడ ప్రభుత్వాసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు తదనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన వైఎస్ఆర్సిపి తడ మండలం వింగ్ కమిటీ అధ్యక్షులను పున్నమి రెస్టారెంట్ నందు మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం సన్మానించారు. ఈ కార్యక్రమంలో తడ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు ,అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకులను వాకాడు ఏఎంసి డైరెక్టర్, జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి బసవనూరు భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగుంటలో ఘనంగా నిర్వహించారు.ఆ పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ సూచనల మేరకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అభిమానంతో భారీ కేక్ ను కట్ చేసి,పంచిపెట్టి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మెగా అభిమానులు,జనసైనికులతో కొత్తగుంటలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లూరు రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.40 మందికి పైగా యువకులు రక్తదానం చేశారు. మొలకలపూడిలోని మెహర్ అనాధ శరణాలయంలో 50 మందికి పండ్లు,బ్రెడ్ అందజేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనాధాశ్రమం ఆవరణంలో మొక్కలు నాటారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు రెడ్ క్రాస్ సంస్థ మోటివేటర్ భాస్కర్ ప్రశంసా పత్రాలను జనసేన లీగల్ సెల్ కార్యదర్శి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ పిఓసి మోహన్,నాయకులు గోను క్రాంతి,రాజా,శంకర్,టక్కోలు శేఖర్, శ్రీను,యశ్వంత్,రాజేష్, గోపాల్,మల్లికార్జున రావు,గూడూరు,చిట్టమూరు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బసవనూరు భాస్కర్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.








## వైయస్సార్ ఆశయాలకు నిరంతర కృషి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విభంగత ముఖ్యమంత్రి వైయస్సార్ ఆశయాలను నెరవేర్చు దిశగా జగనన్న స్థాపించిన వైసీపీని బలోపేతం చేస్తూ ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం తాము కృషి చేస్తామని వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి మంగళవారం ఎస్వి యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హరిప్రసాద్ రెడ్డి వైయస్సార్ తాత్కాలిక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు, టెంకాయలు, కర్పూర హారతులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా లేక 16 సంవత్సరాలు గడిచినప్పటికీ రియంబర్స్మెంట్, జలయజ్ఞం, పనికి ఆహార పథకం, ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పెన్షన్, దివ్యాంగులకు పెన్షన్, వితంతు పెన్షన్, రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్తు, పంట నష్ట పరిహారం, 104, 108, మెగా డీఎస్సీ వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి కార్మిక కర్షక శ్రామిక బడుగు బలహీన దివ్యాంగ, రైతు, విద్యార్థి, నిరుద్యోగుల తల రాతలను మార్చి తరాలు గడిచిన మరువలేని నాయకుడిగా వైయస్సార్ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుపల్లిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలు అందరికీ ఆదర్శమని నేటికీ ప్రజానేతగా అందరి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ అన్నారు.మంగళవారం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నెమ్మలగుంటపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అనుపల్లి సర్పంచ్ గోవర్ధన్, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రజారంజక పాలన అందించారని చెప్పారు. పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేశారని తెలిపారు. అంతేకాకుండా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టి 108 వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమము అభివృద్ధికి వైయస్సార్ ఎంతో పరితపించారని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బాబు రెడ్డి, దేవరాజు రెడ్డి, వార్డు మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, బి ,చెంగారెడ్డి, బి నరహరి రాయల్, పాటూరు మధు, బాబు రెడ్డి, బాలమురళి రాయల్, అల్లియ్య , జిల్లా భాస్కర్ యాదవ్, ఇరగమ రెడ్డి, జ్ఞాన కుమార్, హిమాల్ రెడ్డి, రూప చంద్రారెడ్డి, ఎం శేఖర్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆర్ పి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాయల్ ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మనోహర్ ,నాన్ బాల్ కుమార్ ,రాఘవ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# జనం గుండెల్లో సంక్షేమ శ్రామికుడు వైయస్సార్ : కామిరెడ్డి

**- మండల కన్వినర్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి**



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ప్రజల గుండెల్లో సంక్షేమ శ్రామికుడు,రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి మహానేత స్వర్గీయ డా.వై.యస్ రాజశేఖర్ రెడ్డి వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి , ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పెళ్లకూరు లో సోమవారం నాడు మహానేత వైయస్సార్ 16 వ వర్ధంతి వేడుకలను వైయస్సార్సీపీ మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వైయస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి టెంకాయలు కొట్టి జోహార్ వైయస్సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రానికి సీయం గా ఉన్నది ఐదు ఏళ్ల మూడు నెలలే కాని మంచి చేయాలన్న మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చోనని ఆ కొద్ది కాలంలోనే నిరూపించిన ఘనత మాజీ సీయం మహానేత స్వర్గీయ డా.వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని వారు కొనియాడారు.వరుస ఓటములతో 2003 నాటికి కాంగ్రెస్ జీవచ్ఛవంలా మారిన తరుణంలో వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి మండుటెండలో 2003 ఏప్రిల్ 9న ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర ప్రారంభించారని తెలిపారు . మండుటెండలో 1,475 కి.మీ. నడిచి ప్రజల యొక్క భాదలను తెలుసుకున్నారని అన్నారు. పాదయాత్రతో కాంగ్రెస్ కు జీవం పోసి 2004లో ఇటు ఉమ్మడి రాష్ట్రంలో, అటు కేంద్రంలోనూ అధికారంలోకి తెచ్చారని తెలిపారు 2004 మే 14న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వేదికపై నుంచే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ఫైలుపై తొలి సంతకం చేసి రూ.1,100 కోట్ల వ్యవసాయ విద్యుత్ బకాయిలను మాఫీ చేశారని వారన్నారు.దాదాపు 35 లక్షలకు పైగా పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందించారని తెలిపారు.2004 మే 14 నుంచి 2007 జూన్ 26 వరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.168.52 కోట్లను వైఎస్సార్ విడుదల చేశారని పేర్కొన్నారు.అనంతరం ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, 108, 104 సర్వీసులను రాష్ట్ర ప్రజల కోసం ప్రారంభించారని వారు తెలిపారు.ఆయన తెచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకంతో లక్షలాది పేద విద్యార్థులకు మేలు జరిగిందని జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం.. తాడేపల్లిగూడెంలో ఉద్యాన వర్సిటీ.. తిరుపతిలో పశువైద్య కళాశాల, హైదరాబాద్లో ఐఐటీని ఏర్పాటు చేశారని తెలియచేసారు బాసర, ఇడుపులపాయ, నూజివీడు వద్ద ట్రిపుల్ ఐటీలను నెలకొల్పారన్నారు. జలయజ్ఞం ద్వారా ఒకేసారి 86ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని,ఐదేళ్లలో 23.49 లక్షలఎకరాలకు నీళ్లందించేలా 41 ప్రాజెక్టులను పూర్తి చేశారని, గంగవరం,కృష్ణపట్నం, కాకినాడ పోర్టులు నిర్మంచారన్నారు.శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, వైస్ ఎంపిపి బెల్లపు వెంకట రాఘవ రెడ్డి,పునబాక ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి,ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దాల కీర్తి కిరణ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చుట్టు గురవయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షులు గంజి దయా కృష్ణా యాదవ్, యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర,నాయకులు కరుణం రఘు నాయుడు, చింతకాని మధుసూదన్ నాయుడు, పగడాల హరిబాబు రెడ్డి, గంజి మాతయ్య యాదవ్,ఎల్లు మోహన్,బండి బాలు అట్ల కృష్ణయ్య,తూముల కోటి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల ఆద్యుడు దివంగత డా. వైఎస్సార్

**- వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్**

**సత్యవేడు, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల ఆధ్యుడని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఇంచార్జ్ నూకతోటి రాజేష్ కొనియాడారు.మంగళవారం స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి నాయకులు ఏవీఎం బాలాజీ రెడ్డి,బిరేంద్ర వర్మ,నిరంజన్ రెడ్డి,మునిశేఖర్ రెడ్డి,బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు రాష్ట్ర ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.దివంగత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు ఏరులై పారిందన్నారు.ప్రధానంగా 108 వాహనం ప్రవేశ పెట్టడం వల్ల లక్షల మంది ప్రాణాలు కాపాడే అవకాశం వచ్చింది అన్నారు. విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఆరోగ్యశ్రీ పథకం అమలు ద్వారా నిరుపేద వర్గాలకు వైద్య చికిత్స అందించి వైద్య నారాయణ హరి అన్న సూక్తిని సార్ధకం చేసిన ఘనత వైయస్సార్ దే అన్నారు.తదనంతరం తండ్రికి తగ్గ తనయుడుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత పరిపాలన కొనసాగిందన్నారు.నగదు బదిలీ పథకం ద్వారా పలు సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు చేకూరిన విషయాన్ని ఆయన ప్రస్తావించాడు.తద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థికలబ్ధి చేకూరిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు మస్తానమ్మ, సోమశేఖర్,శ్రీధర్ రెడ్డి,పామాంజి రాజేష్, శ్రీరాములు రెడ్డి,పలని,ఎంపీ రవి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, బాలయ్య,ఇరుగుళం సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి... ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**- జీడి నెల్లూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి కృపా లక్ష్మి**

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం, కొత్తపల్లి గ్రామపంచాయతీ 49.కొత్తపల్లి మిట్టలోని స్వర్గీయ డా. వై ఎస్. రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా ఎస్ఆర్ పురం వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు దీనికి ముఖ్యఅతిథిగా జీడీ నెల్లూరు వైసీపీ ఇన్చార్జి కృపా లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల పక్షపాతి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, తన హయాంలో చిరస్థాయిగా గుర్తుండి పోయే విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు పేద ప్రజల గుండెచప్పుడు రాజశేఖర్ రెడ్డి అని పేదల కోసం తపించే నాయకుడని పాదయాత్రలో రైతు కష్టాలను చూసి మొదటి సంతకం ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి చెందుతుందని, అభివృద్ధి సంక్షేమం రెండింట్లోనూ ముందుండే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది రాజశేఖర్ రెడ్డి గొప్పతనం అని అన్నారు అందుకే ప్రతి ఒక్క ఇంట్లో రాజశేఖర్ రెడ్డి ఫోటో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య ఎంపీపీ జనార్ధన్ క్రియాశీలక కార్యదర్శి విజయబాబు. కటికపల్లి మాజీ సర్పంచ్ మనీ కుప్పయ్య , గోవిందరెడ్డి, ఏసు రత్నం , విజయ్ కుమార్, సర్పంచులు చిట్టి మహేష్ ,అమృత రాజ్ నాయకులు సుధాకర్, నీలమ్మ యుగంధర్, రాజన్ శేషాద్రి కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు జనసేనా నాయకులు వేణు గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, కేక్ కటింగ్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాధవ రెడ్డి, మండల జనసేన పార్టీ అధ్యక్షులువిరూపాక్షి , నాయకులు శివ కుమార్ రెడ్డి, హరి నాయక్, బాలాజీ నాయక్, చిన్నా, పాముల హరి, మంజు, జయపాల్ రెడ్డి ,మనోహర్ రెడ్డి, శ్రీరాములు, బొట్టు శీను , రేవంత్,నాయుడు, పవన్ నాయక్, వెంకటేష్, చిట్టి అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పేట బ్రదర్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో

## పవన్ కళ్యాణ్ జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేట బ్రదర్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులు, అభిమానులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నీతి, నిజాయితీ ,నిబద్ధత , సహాయ గుణం ఉన్నటువంటి వ్యక్తి అనీ, ఆయన కోసం ఒక రక్తదానమే కాదు దేనికైనా వెనకడుగు వెయ్యమని, ఆయన ఆశయాల కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటామని, నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, పాల్గొన్నారు.



## జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పుంగనూరు సింగల్ విండో చైర్మన్, జిల్లా కార్యదర్శి పగడాల రమణ ఆధ్వర్యంలో పుంగనూరు పట్టణం లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పేషంట్స్ కు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మాధవ్ రెడ్డి, టిడిపి మాజీ కౌన్సిలర్ దేశాది ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, టీడీపీ పట్టణ ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు సుహేల్ భాషా, లీగల్ సేల్ ఇంచార్జి శ్రీనివాస్,వీర మహిళ జయమ్మ, మండల, పట్టణ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, నందు, సీనియర్ నాయకులు పాముల హరి, ఎన్ ఆర్ ఐ నాయకులు రాయల్ కుమార్, కార్యదర్శులు వంగివేటి ఉదయ్, చరణ్, రెడ్డి, మణి, తిరుమలేశ్, మహేష్, రవి, జ్ఞాన, వేణు రాయల్, జనసైనికులు మంజునాథ్, అంబరీష్, దాము, నాగేంద్ర, శ్రీనివాస్,విశ్వ, ఉమ శంకర్, సునీల్, కిషోర్, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కార్మిక వర్గ రాజ్యాధికారం ద్వారానే సమసమాజం.. ఏఐటియుసి

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కార్మిక వర్గం రాజ్యాధికారాన్ని సంపాదించడం ద్వారానే సమ సమాజం వెల్లివిరుస్తుందని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ అభిప్రాయపడ్డారు. సూళ్లూరుపేటలో జరిగిన ఏఐటియుసి నియోజకవర్గ సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాల ద్వారా ప్రజలకు మెరుగైన సంక్షేమాన్ని అందించే అవకాశం ఉందని దోపిడీకి గురి అవుతున్న కార్మిక వర్గాన్ని చైతన్యపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గ చైతన్యం, పోరాటాల ద్వారా నయవంచక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థల తొత్తుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు చేస్తేనే సామాన్య ప్రజానీకానికి న్యాయం జరుగుతుందని తెలియజేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దశలో స్థానికులకు వారికి క్వాలిఫికేషనుకు తగిన ఉద్యోగాలు లభించట్లేదని ఇక్కడ సహజ వనరులను అనుభవిస్తూ స్థానిక ప్రజానీకానికి యువతకు ఉపాధి కల్పించకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు




ప్రధానంగా సూళ్లూరుపేటలో అసంఘటిత తరంగా కార్మికులు వీధి వ్యాపారులు హమాలీ కార్మికులు ఆటో వర్కర్ల సమస్యలు వర్ణనాతీతం అని వారి సమస్యల పరిష్కారం కోసం పోరాట బాటలో ఏఐటియుసి ముందుండాలని అందుకు పార్టీ సహకారం పూర్తిగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ గౌరవాధ్యక్షులు కే శ్రీనివాసులు అధ్యక్షులు రమణయ్య తొండ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు, నాయకులు వెంకటకృష్ణయ్య, కుమార్, నాగరాజు, సురేష్, మునస్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

### ఆధునిక కంప్యూటింగ్ సాంకేతికతలపై ఎంబీయూలో

# ఐఈఈఈ అంతర్జాతీయ సదస్సునిర్వహణ

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మోహన్ బాబు యూనివర్సిటీ లోని డేటా సైన్స్ విభాగం, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ ఆధ్వర్యంలో, 2025 ఐ ఈ ఈ ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్(ఐ సి ఏ సి టి 2025) సెప్టెంబర్ 1%-%2, తేదీలలో దాసరి ఆడిటోరియంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో కృత్రిమ మేధస్సు (ఏ 1), డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ( ఎల్ ఓ టి),మరియు సస్టైనబుల్ కంప్యూటింగ్ పరిష్కారాలు వంటి ఆధునిక రంగాలలో జరుగుతున్న తాజా పురోగతులపై దేశ%-



%విదేశాల నుండి వచ్చిన ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులు చర్చలు జరిపారు. ఆధునిక కంప్యూటింగ్ వాస్తవ ప్రపంచ సమస్యల పరిష్కారంలో, డిజిటల్ రూపాంతరానికి మార్గదర్శకంగా ఉండటంలో ఉన్న ప్రాముఖ్యతను ఈ సమావేశం ప్రత్యేకంగా ప్రస్తావించింది.ప్రతిష్ఠాత్మక జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థల నుండి వచ్చిన ప్రముఖ ప్రసంగకులు తమ కీ నోట్ అడ్రస్సులు మరియు నిపుణుల ప్రసంగాల ద్వారా, సంయుక్త పరిశోధన ఆవిష్కరణలకు దారితీస్తుందని, సమాజానికి ప్రభావవంతమైన పరిష్కారాలను అందించగలదని నొక్కిచెప్పారు.సదస్సులో పాల్గొన్న నిపుణులు అకాడెమియా , పరిశ్రమల మధ్య బలమైన సహకారం అవసరమని, ముఖ్యంగా , ఇంటెలిజెంట్ సిస్టమ్స్, హై-పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి క్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడానికి ఇది కీలకమని హైలైట్ చేశారు. ఐ సి ఏ సి టి 2025 అత్యాధునిక పరిశోధన మరియు ప్రాయోగిక వినియోగాల మధ్య దూరాన్ని తగ్గిస్తూ, భవిష్యత్తులో కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు పునాది వేసింది.ఈ సదస్సు ద్వారా యువ పరిశోధకులు మరియు విద్యార్థులు తమ పరిశోధన పత్రాలను ప్రదర్శించి, గ్లోబల్ నిపుణులతో చర్చించే వేదికను పొందారు. దీని ద్వారా కొత్త భాగస్వామ్యాలు ఏర్పడటమే కాకుండా, టెక్ ఎకోసిస్టంలో మరింత సహకారానికి దోహదపడుతుందని అంచనా.ఈ కార్యక్రమంలో ఎంబీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామ్‌రావ్, రీసెర్చ్ %డ% ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ అవిరేని శ్రీనివాసులు మరియు ఇతర విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రొంపిచెర్లలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. చిచ్చిలివారి పల్లె లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. అన్ని రంగాల్లో పేదలను అభివృద్ధి చేశారని కొనియాడారు. వైఎస్ పథకాలు అమలు కావాలంటే మనకు సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉండాలన్నారు. ఎన్నికలలో వైఎస్సార్సీపీ ని గెలిపించాలని కోరారు. అలాగే వైఎస్ వర్ధంతి సందర్భంగా పెద్ద మల్లెల గ్రామపంచాయతీలోని నడిం పల్లెలో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్ఆర్సీపీ నాయకులు కరీముల్లా, సూర్యనారాయణ రెడ్డి, కమలాకర్ రెడ్డి, కోట వెంకటరమణ, మహబూబ్ బాషా, అల్లాబక్షు, సురేంద్ర నాయుడు, బావాజీ సాహెబ్, బాలాజీ, రాజా సాహెబ్, మంజూర్, కుమార్ నాయుడు, నాగరాజ, నీరజాక్షల నాయుడు, నూలు రెడ్డప్ప, వెంకటరత్నం, రవీంద్ర, సుధాకర్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, పూజిత రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నేత కోలా ఆనంద్‌కు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన కోలా ఆనంద్‌ను పట్టణం ప్రముఖ వ్యాపారవేత్త, లెదర్స్ నిర్వాహకులు శ్రీధర్ నాయుడు, ఆయన మిత్ర బృందం సోమవారం కలంకారి శాలువాతో సత్కరించి వినాయక ప్రతిమను బహూకరించారు. శ్రీధర్‌నాయుడు మాట్లాడుతూ బిజెపిలో క్రమశిక్షణ కలిగిన నేతగా కోలా ఆనంద్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని బిజెపిలో రాష్ట్ర కార్యదర్శి నుండి నేడు ఉపాధ్యక్షుడు స్థాయికి ఎదగడం గొప్ప విషయమని ఒక్కసారి ఓ వ్యక్తి కలిస్తే తిరిగి ఐదు సంవత్సరాలైనా సరే ఆ వ్యక్తి పేరు గుర్తు పెట్టుకునే నేత కోలా ఆనంద్ అని జ్ఞాన ప్రసూనామ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలు ప్రజలకు మెరుగైన సేవలు అందించి శ్రీకాళహస్తి యొక్క ఖ్యాతిని నిలబెట్టాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు ,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు, విశాలాంధ్ర విలేఖరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ క్యాప్ సందర్శించిన తహసీల్దార్

### గుత్తివారిపల్లిలో డయేరియా విలయ తాండవం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని గుత్తివారిపల్లి గ్రామంలో డయేరియా విలయ తాండవం చేస్తోంది. తిరుపతిలో సుభద్రమ్మ (70) అనే మహిళ డయేరియా బారిన పడి బంధువులు ఇంటికి వచ్చి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందడంతో గ్రామం అంతా వ్యాపించింది. డయేరియా బాధపడుతున్న వారిని బాలాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, మరో ముగ్గురు గ్రామంలోని మెడికల్ క్యాంపులో చికిత్స పొందుతున్నారని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. డయేరియా నుండి కోలుకొని కొందరు ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారన్నారు. ప్రస్తుతం గుత్తివారిపల్లెలో పరిస్థితి పరిస్థితి నియంత్రణలో ఉందని బాధ్యతుల్ని పరామర్శించిన తాసిల్దార్ ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## రామచంద్రారెడ్డి మృతి బాధాకరం

### సి.రామచంద్రారెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం పరిధిలోని రెడ్డివారిపల్లి పంచాయతీ దిగువ రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన మాజీ విలేఖరి, గోవిందధామం స్థలదాత సి.రామచంద్రారెడ్డి మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి సి.రామచంద్రారెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు

**యాదమరి, మేజర్‌న్యూస్:** జనసేనా అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్కల్యాణ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు,పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కొనపల్లి గ్రామాల్లో రాజేష్ ఆద్వర్యంలో భారీ కేకు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి మండల జనసేన అధ్యక్షులు కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజల కష్టం నుంచి ఉధ్భవించిన పార్టీ జనసెన అని అన్నారు. నీతి నిజాయితీకి నిలువెత్తు ప్రతిరూపం పవన్ కళ్యాణ్ అని కొనియాడారు.అనంతరం అభిమానుల నడుమ కేకు కట్ చేసి మండల యువనాయకులు రాజేష్‌కి తినిపించి సంబరాలు చేసుకున్నారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభు, సందీప్, స్టీఫెన్, ప్రశాంత్, అరుణ్, సాయిప్రదీప్, జయచంద్ర ప్రభు సురేష్, కిరణ్ పాల్గొన్నారు.



## అలిపిరిలో దివ్యానుగ్రహ విశేష హెూమం

## ఆన్‌లైన్ టికెట్లు ఏడు రోజులు నిలిపివేత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అలిపిరిలోని శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం ప్రాంతంలో అడ్డుగాఉన్న చెట్లు తొలగింపు, నవనీకరణ తదితర కారణాల నేపథ్యంలో సెప్టెంబర్ 07వ తేదీ నుండి 13వ తేదీ వరకు శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం ఆన్ లైన్ టికెట్లను టిటిడి నిలిపివేసింది. సదరు 7 రోజుల్లో దివ్యానుగ్రహ విశేష హెూమంను మరోచోట ఏకాంతంగా నిర్వహించనుండడంతో ఆన్ లైన్ టిక్కెట్లు అందుబాటులో ఉండవు. సెప్టెంబర్ నెలలో 7 రోజులు మినహా మిగిలిన రోజులలో ఆన్‌లైన్‌లో విశేష హెూమం టికెట్లు అందుబాటులో ఉంటాయి. సదరు 7 రోజుల పాటు దివ్యానుగ్రహ విశేష హెూమం ఆన్ లైన్ టికెట్లు నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయానికి భక్తులు సహకరించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి : కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని, ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్, పారిశుద్ధ్యంపై హెల్త్ అధికారులు, పన్నుల వసూళ్ళపై రెవెన్యూ అధికారులు, అక్రమనిర్మాణాలు తదితరాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కమిషనర్‌కు వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్యం కొంత వరకు మెరుగ్గా ఉన్నా, చెత్త కుప్పలు లేకుండా తొలగించాలన్నారు. అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగరంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు లేకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో అన్ని పనులను పరిశీలించాలని అన్నారు. ఎవరైనా విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, డిఈలు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న జాతీయ లోక్ ఆదాలత్

### డిఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి భారతి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఈనెల 13వ తేదీ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని మంగళవారం చిత్తూరు జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ భారతి తెలిపారు. కచ్చిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**శాంతిపురం మేజర్‌న్యూస్:** శాంతిపురం మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగతముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాంతిపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ సర్కిల్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేతలు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి ముఖ్యమంత్రిగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డికే దక్కిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత ఆపరేషన్లు చేయించుకోవడం జరిగిందన్నారు. అలాగే 108 సేవలు, ప్రతి పేదవాడికి ఇల్లు,ఉచిత విద్యుత్,ఫీజు రీయింబర్స్మెంట్ రైతుభరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవాడికి అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఎంపీటీసీలు,శాంతిపురం వైయస్సార్సీపి మండల కన్వీనర్ దండపాణి,మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణిరెడ్డి, వైయస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి కెనమాకులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏ.వి.జయరాం, సోమరామిరెడ్డి కృష్ణమూర్తి, మురళీమోహన్ రెడ్డి, గజ్జల రమేష్ చంగప్ప, విజయ్ కుమార్, రామచంద్ర నాయుడు నగేష్ చలపతి,వైస్ ఎంపీపీ మండల వైయస్సార్సీపి నేతలు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**రేణిగుంట మేజర్‌న్యూస్:** రేణిగుంటలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ జనసేన అధినేత సీఎం కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసైనికులు. ముందుగా రేణిగుంట గంగమ్మ ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బస్టాండ్ లో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, మోహన్ జన సైనికులు వీర మహిళలు మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని పెట్రోల్ బంక్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వెంటే గౌడ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారికోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలందరూ కు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆయన తనయుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కూడా నాడు నేడు అమ్మఒడి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందాలన్న ఉద్దేశంతో ఆయన తపన పడ్డారన్నారు. అప్పుడు మేనిఫెస్టోలో పెట్టిన నవరత్నాలన్నీ కొనసాగించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, మాజీ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చాన్మాకమల్, ఎస్ కే ఎస్ జాఫర్, నాగరాజ్, శ్యాంసుందర్ రాజ్, హేమంత్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, కోదండ రామయ్య, శ్యామ్, అమర్నాథ్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం వేడుకలు

### - జనసేన పార్టీ నేతలు దుమ్ము రాయల్, తోట గణేష్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి జనసేన పార్టీ నాయకులు బలిజి సేన అధ్యక్షులు దుమ్ము రాయల్, అధ్యక్షులు తోట గణేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, పలు సేవ కార్యక్రమాలు చేశారు. పవన్ కళ్యాణ్‌కి ఎంతో ఇష్టమైన గోమాతలకు పళ్ళు, దాణా పంపిని చేశారు. ఏర్పేడు పట్టణం నందు కేక్ కటింగ్ నిర్వహించారు. పలు ప్రాథమిక స్కూల్‌లలో విద్యార్థులకి విద్యాసామాగ్రి పంపిని చేశారు. రక్తదానం శిబిరంలో పాల్గొన్నారు. పెద్ద గుడి దగ్గర భారీ కేక్ కటింగ్ చేశారు. సన్నిధి విధిలో గోపురం దగ్గర డొక్కసిత్తమ్మ గారి స్ఫూర్తి తో 500 మందికి అన్నదానం నిర్వహించారు. పాపనాయుడుపేట శ్రీ నరసింహ మానసిక వికలాగులు ట్రస్ట్ లో కేక్ కటింగ్, జ్యూస్, పండ్లు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ వర్థంతి వేడుకలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం కార్వేటినగరం మేజర్ పంచాయతీ ఎంపీడీవో కాంప్లెక్స్ సమీపంలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కృపా లక్ష్మి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా వైయస్ చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, ధనంజయ వర్మ, వైఎస్ఆర్సిపి నాయకులు ధనుంజయ రెడ్డి, శివప్రసాద్, మునెమ్మ, అంబికా, వెంకటరత్నం శేషాద్రి గిరిజ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం నాయుడుపేట పట్టణంలోని జువ్వలపాలెంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏం సి చైర్మన్,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు,గిండి సతీష్,బాలు శెట్టి శేఖర్, సుమతీరావు,కళ్యాణ్,మున్నా, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు,టిడిపి నాయకులు బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**తిరుపతి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని జనసేన పార్టీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవులపాటి బుజ్జిబాబు నేతృత్వంలో మహిళలకు చీరలు, జాకెట్లను పంపిణీ చేశారు. సోమవారం గాంధీ రోడ్డు ఏ జీకే భవనంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజులు పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చీరలు జాకెట్లను, నాయి బ్రాహ్మణ సోదరులకు సెలూన్ కిట్లను పంపిణీ చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని బుజ్జి బాబు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటానని చెప్పారు. అనంతరం రాష్ట్ర నాయి బ్రాహ్మణ జన సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల పాటి బుజ్జిబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. భవిష్య త్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలని పవన్ కళ్యాణ్ కు బుజ్జి బాబు విజ్ఞప్తి చేశారు. సుమారు 500 మంది



నాయి బ్రాహ్మణ సోదరులకు సెలూన్ కిట్లను, 200 మహిళలకు చీరలు జాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ సంఘ జిల్లా అధ్యక్షులు ఆకుల సతీష్ కుమార్, కార్పొరేటర్లు నరసింహాచారి, నారాయణ, టౌన్ బ్యాంక్ ముని కుమార్, నాయి బ్రాహ్మణ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఎస్ఆర్ పురం మండలం కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం ఆవరణంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు పుల్లూరు



సర్పంచ్ భవ్య పవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ జీడీ నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజల కోసమే పార్టీ పెట్టి పేద ప్రజలను అభివృద్ధి చేయడానికి పవన్ కళ్యాణ్ గారు తపిస్తున్నారని అన్నారు అనంతరం భారీ కేక్ ను కట్ చేసి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి సంబరాలు జరుపుకున్నారు. మహిళలకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం చీరలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు రాజేంద్రన్, టిడిపి మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ నాయుడు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవి, బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి రెడ్డి, ఉపాధ్యక్షులు చార్లెస్, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు కార్యదర్శి భరత్ ,సాయి, నాయకులు ప్రకాష్ సురేష్ సోమశేఖర్ గుణశేఖర్ జాఫర్ సుమన్ వీర మహిళ సుబ్బలక్ష్మి, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల కోసం పరితపించే నాయకుడు పవన్ కళ్యాణ్

### - పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో బాలమురళీకృష్ణ

**సత్యవేడు, మేజర్ న్యూస్:** ప్రజల కోసం,దేశం కోసం పరితపించే నాయకుడు ప్రముఖ సినీ నటుడు,జనసేన నేత,రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ చెప్పారు. మంగళవారం జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు,వరదయ్యపాలెం జనసేన నాయకుడు పసుపులేటి విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో పవన్ కళ్యాణ్ ఉవ్వెత్తున ఎగిసిన తరంగం అన్నారు. ప్రతి నిమిషం ప్రజాహితం కోసం పోరాటం చేస్తూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని తిరిగి నిలబెట్టి మహోజ్వల చరిత్రను సృష్టించిన నాయకుడని ఆయన కొనియాడారు. పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో రాజకీయంలో ఎంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పైగా ఎట్టి పరిస్థితుల్లోనూ కూటమి ప్రభుత్వం ఇంకా బలోపేతమై అధికారంలో నిరంతరంగా కొనసాగడం ఖాయమని ఆయన తేల్చి చెప్పారు. టిడిపి,జనసేన,బిజెపి నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలన్న పవన్ కళ్యాణ్ సూచనలను ఆచరిస్తూ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. జన సైనికులుగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకై సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కెసిపి సత్య రాయల్,బి.రాజేష్,శ్రీనివాసులు,ఎల్కే రాజేష్, టిడిపి మండల నాయకుడు మురళి( చికెన్ చిన్న),జడేరి బాబు,ధనశేఖర్,కోనయ్య, పలువురు జనసేన శ్రేణులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో వినాయక స్వామిని నిమజ్జనం చేయండి - సీఐ నాగార్జున రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంఎం వాడ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంనకు వద్దకు శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ నాగార్జున రెడ్డి విచ్చేశారు. ఎం ఎం వాడ ప్రజలు సిఐకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ శ్రీకాళహస్తి నియోజవర్గ ఇన్చార్జ్ ఇర్ల.రాజా మాదిగ. అనంతరం వినాయక స్వామి వారిని దర్శనం చేసుకుని, అలాగే నిమజ్జనం రోజు ఎటువంటి ఆటంకాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇర్ల రాజా కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ కమిటీ సభ్యులు మరియు ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

